వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 5, జనవరి 2024 | 16 పేజీలు



# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలి




- పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశంలో కలెక్టర్ పి.ప్రావీణ్య
- సమావేశంలో పాల్గొన్న సిపి, రిటర్నింగ్ అధికారులు, పోలీసు అధికారులు

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

రానున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి గాను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్

16లో..


# హన్మకొండలో కరుగుతున్న.... కొండలు

- ప్రభుత్వం మారినా మీరు మారరా..?
- గుట్టను తొలుచుడు, కబ్జా చేసుడు
- అక్రమ నిర్మాణాలను ఆపేదెన్నడు...?
- మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించండి..... నగరవాసుల డిమాండ్

**కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను మింగేస్తున్న భూ బకాసురులు**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

నీళ్లు, నిధులు, సహజవనరులు తెలంగాణలోని పేదలందరికి సమానంగా దక్కాలనే లక్ష్యంతో సబ్బండ వర్గాలు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలనలో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను చెరువు శిఖాలను గుట్ట స్థలాలను, దేవాదాయ శాఖ భూములను కాజేశారన్న అభియోగాలు కోకొల్లలు, గత ప్రభుత్వం తెలంగాణ ప్రజల నుండి అనేక ఆరోపణలు ఎదుర్కొన్న విషయం విధీతమే ప్రభుత్వాలు మారినా బూకబ్జా దారుల తీరుతెన్నులు మారలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చారిత్రాత్మకమైన ఓరుగల్లు నగరంలో విలువైన ప్రభుత్వ భూములు, గత బిఆర్ఎస్ ఎమ్మెల్యేల అనుచరులు కాజేశారనే ప్రచారంతో పాటు ఆరోపణలు జోరందుకున్న విషయం తెలిసిందే. కాగా తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వంలో భూ కబ్జాలు ఉండవని నేరుగా సీఎం రేవంత్‌రెడ్డే ప్రకటించిన విషయం విధీతమే. తెలంగాణ రాష్ట్ర రాజదాని హైదరాబాద్ తర్వాత రెండో రాజదానిగా పిలువబడుతున్న ఓరుగల్లు నగరంలో మళ్లీ భూమాఫియా పేట్రేగిపోతుందన్న విమర్శలు పెల్లుబిక్కుతున్నాయి. హన్మకొండ నగరంలో హన్మకొండ నగరంలోని హంటర్‌రోడ్డు ప్రధాన రహదారి పక్కనే గల సర్వే నెంబర్ 964లో గల ప్రభుత్వ గుట్టస్థలాలు గత కొన్ని సంవత్సరాలుగా మాయమవుతున్నాయి. గుట్ట స్థలాలను ప్రభుత్వం బఫర్‌జోన్‌గా ప్రకటించినప్పటికి కూడా కార్పొరేషన్ అధికారుల అండ దండలతో భూకబ్జాదారులు సర్వే నెంబర్లు మార్చి ప్రభుత్వ గుట్టస్థలాలను నకిలీ డాక్యుమెంట్ల ద్వారా రిజిస్ట్రేషన్లు చేసి లబ్ధిదారులకు అమ్మి కోట్ల రూపాయలు గడించారు. అందులో గత ప్రభుత్వ పెద్దల హస్తం



2 వ పేజీలో..



# మేడారం పనులకు జనవరి 20 డెడ్‌లైన్

- ప్రారంభమైన ఆర్టీసీ క్యూలైన్, పార్కింగ్, ఎండోమెంట్ పనులు
- రూ.75కోట్లు .. మిగిలింది ఇంకా 50 రోజులే
- సమీక్షలో పనులపై హెచ్చరించిన నిద్రమత్తు వీడని అధికారులు
- కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్
- మంత్రి సీతక్క సమీక్షలో తలలు ఊపడమే

*మేడారం, ప్రభాతవార్త :*

మహాజాతర సమీపిస్తుంది. భక్తుల తాకిడి మొదలు కావడంతో సౌకర్యాల కల్పనపై దృష్టిపెట్టారు. శాఖల వారీగా పనులను కేటాయించి జనవరి 20లోపు గడువును విధించారు.

16 పేజీలో...

# గురుకులాల్లో..... నాణ్యమైన విద్య

2 పేజీలో...

**వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య**

*ప్రభాతవార్త, వరంగల్ :*

జిల్లా ప్రభుత్వ విద్యా సంస్థలో, గురుకులాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో ఉమ్మడి గురుకులాలో 5వ తరగతి ప్రవేశ పరీక్ష ద్వారా దరఖాస్తుల స్వీకరణ పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేటు పాఠశాలల ధీటుగా నిర్వహిస్తున్న ప్రభుత్వ



# నిత్యావసరాల... ధరల బాదుడు

2 పేజీలో...

- సామాన్యుడిపై పెనుభారం
- పదిహేను రోజుల్లో భారీగా హైక్
- దిగుబడి పడిపోవడమే కారణం
- బ్లాక్ చేస్తున్న వ్యాపారులు పట్టించుకోని అధికారులు




*ప్రభాతవార్త, వరంగల్ :*

ఏం కొనేటట్లు లేదు.. ఏం తినిటట్లు లేదని మధ్య తరగతి కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఉల్లిగడ్డ, ఎల్లిగడ్డ, కారం, పసుపు, ఉప్పు, పుప్పు ఇలా ఏది చూసిన ధరలు హైక్ అయ్యారు. గత ఏడాది నాలుగు సార్లు నిత్యావసరల వస్తువుల ధరలు పెరిగినా ఇంత పెద్ద మొత్తంలో ఎన్నడూ పెరగలేదని వ్యాపా రులు, వినియోగ దారులు వాపోతున్నారు.

**నోరెళ్లబెడుతున్న సామాన్యులు**

గత నెలలో రూ.130 కిలో ఉన్న కంది



# నిత్యావసరాల ధరల బాదుడు

*మొదటి పేజీ తరువాయి :*

**నోరెళ్ల బెడుతున్న సామాన్యులు**

గత నెలలో రూ.130 కిలో ఉన్న కంది పుప్పు ఇప్పుడు రూ.170 వరకు చేరుకున్నాయి. చింతపండు అయితే రూ.70 నుంచి రూ. 120కి అమాంతం పెరిగింది. ఎల్లిగడ్డ అయితే ఏకంగా రూ.200 నుంచి రూ.340కి పెరిగింది. జిలకర్ర కిలో ధర చూస్తే ఏడాదిలో రూ.200 నుంచి రూ. 550కి పెరిగింది. ఇలా కారం పొడి, ఎండు మిర్చి, నువ్వులు. శనగలు, పల్లీలు, పామాయిల్ తదితర ప్రతీ నిత్యావసర ధరలన్నీ ఆకాశ న్నంటు తున్నాయి.

**ఏ పూటకు ఆపూట..**

సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు ధరలు శరాఘాతంగా మారాయి. గత నెలకు ఈ నెలకు 50 శాతం అదనపు ఖర్చులు మీదన పడు తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు కూరగాయాలు, చికెన్, మటన్, కొడి గుడ్డు ధరలు కూడా మండిపోతున్నాయి. ఇంత ధరలు పెట్టి ఏమీ కొనలేమని సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. పేద కుటుంబాలైతే ఏ పూటకు ఆపూట అన్నట్లుగా కాలం గడుపుతున్నారు.

**బ్లాక్ చేస్తున్న వ్యాపారులు..**

ఉత్పత్తులు పడిపోవడంతోనే ధరలు విప రీతంగా పెరిగియని వ్యాపారులు తెలుపు తున్నారు. దీనిని ఆసరగా చేసుకుని కొందరు వ్యాపా రులు బ్లాక్ చేసి ధరలు పెంచుతున్నారని సామా న్యులు ఆరోపిస్తున్నారు. నానాటికి పెరుగు తున్న ధరలను నియంత్రిం చాల్సి న అవసరం ఉందని వినియోగదారులు కోరు తున్నారు. పౌరసరఫరాలు అధికారులు ఈ విష యంపై దృష్టి సారించి ధరల నియంత్రణ అవసర మైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# హన్మకొండలో కరుగుతున్న కొండలు

*మొదటి పేజీ తరువాయి :*

చేసి లబ్ధిదారులకు అమ్మి కోట్ల రూపాయలు గడించారు. అందులో గత ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని ఆరోపణలు ఉన్నాయి. కాగా ఇటీవలనే కబ్జాదారులు ప్రభుత్వ గుట్టస్థలాలను కొండలను కరిగించి రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణాలు చేపట్టి కమర్షియల్ షెడ్లను నిర్మిస్తున్నారు. కాగా గతంలో రెవిన్యూ అధికారులు కబ్జాదారులతో కుమ్మక్కై చూసి చూడనట్లు వ్యవహరించడంతో కబ్జాదారులు మళ్లీ ఇటీవలనే రెచ్చిపోతున్నారు. ప్రభుత్వ గుట్ట పక్కన గల సర్వే నెంబర్ 963ను బూచిగా చూపిస్తూ 964 సర్వే నెంబర్‌లో గల ప్రభుత్వ



భూమిని భూకబ్జాదారులు మింగేస్తున్నారు. పెద్ద పెద్ద బండరాళ్లను సైతం భారీ శబ్దాలతో కాజేస్తూ భూ ఆక్రమణ దారులు నిర్మాణాలు చేపడు తున్నప్పటికి కూతవేటులో కలెక్టరేట్ కార్యాల యాలు రెవిన్యూ కూడా కార్యాలయాలు, కార్పొరేషన్ కార్యాలయాలు ఉన్నప్పటికి ఈ భూ బకాసురులు యదేచ్చగా భూ దందాకు



పాల్పడటం పట్ల హన్మకొండ నగర వాసులు, ప్రభుత్వ ఉన్నతాధికారుల తీరును తూర్పారా పడుతున్నారు. కాగా ఇటీవలనే కబ్జాదారులు నిర్మించిన అక్రమ నిర్మాణాల జోలికి పోకుండా పక్కనే పేదలు వేసుకున్న గుడిసెలను కూల్చి పెద్ద గణకార్యం చేశామని కార్పొరేషన్ అధికారులు చేతులు దులుపుకున్నారు. కాగా గతంలో భూకబ్జాదారులు, నకిలీ డాక్యుమెంట్ల పేరుతో అమ్మకాలు జరపగా కొనుగోలు చేసిన లబ్ధిదారులు, అట్టి స్థలాలు ప్రభుత్వ భూములో



లేక, ప్రైవేటు భూములో తెలియక లక్షల రూపాయలు పెట్టి కొనుగోలు చేసి ప్రస్తుతం ఆందోళనకు గురవుతున్నట్లు తెలుస్తోంది.

**పశ్చిమ ఎమ్మెల్యే నాయినిగారు... మంత్రి కొండా సురేఖ మేడం గారు.. కబ్జాలను అరికట్టండి...**

ప్రధాన రహదారిపక్కనే జూపార్కు ఎదురుగా కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కాజేస్తున్న భూకబ్జాదారులపై చర్యలు తీసు కోవాలని ప్రభుత్వ భూములు, ప్రైవేటు భూముల సర్వే నెంబర్లను తారుమారు చేసిన కబ్జాదారుల, అధికారుల ఆటకట్టించాలని డిస్ట్రిక్ సర్వేయర్ ఏడితో సర్వే చేయించి హద్దులు నిర్ణయించి ప్రభుత్వ గుట్ట స్థలాలను కాపాడాలని హన్మకొండ నగర ప్రజలు కోరుతున్నారు.

# ప్రజల వద్దకు పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం

## : మున్సిపల్ చైర్మన్ రాజు

*చౌటుప్పల్, జనవరి 3 ప్రభాతవార్త*

కెతెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా రంజక పాలన అందించడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ప్రజా పాలన గ్రామ సభల్లో భాగంగా గురు వారం స్థానిక 14,16 వార్డుల్లో ఏర్పాటు చేసిన ఆరు గ్యారంటీ పథకాలపై గ్రామ సభల్లో ఆర్డిఓ జగన్నాధరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ




సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం జరుగు తుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిల నాయకత్వం లో చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందా మన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు ఆఫీసర్ పద్మజారాణి, మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, ఎస్ఐ ధనుంజయ్య, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, పోలోజు శ్రీధర్‌బాబు, సందగళ్ల విజయ సతీష్‌గౌడ్, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, మాజీ ఎంపిపి చిక్కా నర్సింహా, ఆవుల ఏసుదాసు, కానుగుల వెంకటయ్య, బడుగు అంజయ్య, ఎండి.ఖలీల్, హరీష్, రియాస్, రాకేష్‌రెడ్డి, రాఘవేంద్ర, చిలివేరు కృష్ణ తదితరులున్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

*పెద్దవూర, జనవరి 4 ప్రభాతవార్త:*

పెద్దవూర మండలంలోని మల్లేవానికుంట తండా, పూల్యాతండాలకు చెందిన రమావత్ గుణ్య, రమావత్ కేశవులు, రమావత్ నాగరాజు, ముడావత్ బుజ్జి, ప్రభాకర్, రమావత్ పాండు ఇటీవల రోడ్డు ప్రమాదం లో మరణించడంతో వారి నివాసాలకు వెళ్లి వారి కుటుంబాలను పరమా ర్శించి వారి కుటుంబాలకి ఆర్థిక సహాయంను గురువారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అందజేశారు. వారి వెంట పిసిసి సభ్యులు కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, గడ్డంపల్లి వినయ్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పబ్బు గిరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పగడాల నాగరాజు, కిలారి మురళీయాదవ్, సల్ల హనుమంత్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్తీ శ్రీను, గుంటూరు రాములు, వెంకట్‌నాయక్, లాలునాయక్, లక్ష్మణ్‌నాయక్, బాబునాయక్, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.



# గురుకులాల్లో నాణ్యమైన విద్య

*మొదటి పేజీ తరువాయి :*



ధీటుగా నిర్వహిస్తున్న ప్రభుత్వ గురుకులాలల్లో సీటు సాధించి తమ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఉన్నారు. ఈ ఉమ్మడి గురుకులల ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11వ తేదీన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గురుకులాల సమన్వయ అధికారి ఆర్.సమ్మయ్య, వైస్ ప్రిన్సిపల్ స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజులు నీటి సరఫరా బంద్

*ప్రభాతవార్త, వరంగల్ :*

పైపు లీకేజీ కారణంగా రెండు రోజులు నీటి సరఫరా బంద్ చేస్తున్నామని ఈఈ రామోజ్ శ్రీనివాస్ తెలిపారు. ధర్మసాగర్ నుంచి వచ్చే మిషన్ భగీరథ ప్రధాన పైపు లైన్లకు అమ్మవారి పేట వద్ద లీకేజీ మరమ్మతు పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. వరంగల్ పరిధిలోని కరీమాబాద్, ఊర్సు, శివనగర్, పెరుకవాడ, చింతల్, ఖిలా వరంగల్, తూర్పు కోట, మధ్య కోట, ఎస్ఆర్ఆర్ తోట, యుసి రెడ్డి నగర్, నాగమయ్య గుడి, రద్రమ నగర్ ప్రాంతాల్లో శుక్ర, శనివారాల్లో నీటి సరఫరా బందు చేస్తున్నామని తెలిపారు.

హెచ్ఎంకే ఫోటో -2

# నేడు మంత్రి పొన్నం ప్రభాకర్ రాక

## -జోష్‌లో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు


*ప్రభాతవార్త ఎల్కతుర్తి ::*



ఎల్కతుర్తి మండల కేంద్రానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం అనగా నేడు మండల కేంద్రానికి వస్తున్న తరుణంలో కార్యకర్తలు, నాయకులు సమయంపాటించి అధిక మొత్తంలో మంత్రికి స్వాగతం పలకాలని మండల సీనియర్ నాయకులు గుడెళ్ళి నవీన్‌కుమార్, కాదరి సురేందర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపొందిన నుండి నూతనంగా మండల కేంద్రానికి వచ్చి ఎస్ఎంఆర్ గార్డెన్‌లో కార్యకర్తలకు, ఆరు గ్యారెంటీలపై సమావేశానికి హాజరవుతున్నారని అన్నారు. మంత్రి పొన్నం ప్రబాకర్ కార్యకర్తల నుండి అభివందనాలు తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, మాజీ అధ్యక్షుడు సంతాజితో పాటు సీనియర్ నాయకులు, గ్రామాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద మొత్తంలో హాజరవుతున్నారని అన్నారు.

# వృద్దులకు దుప్పట్ల పంపిణీ

*ఐనవోలు,జనవరి04,ప్రభాతవార్త*



మండలంలోని వెంకటాపురం గ్రామంలో సేనర్జియా గ్రూప్ ఆధ్వర్యంలో వృద్దులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నేనర్జియా గ్రూప్ చైర్మన్ బ్రదర్ జాన్ హాజరై వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడారు. వృద్దులు ధైర్యంగా ఉంటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో చిలూ ్పర్ మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు కొయ్యడ శోభారాణి, గ్రూప్ కో-ఆర్డినేటర్స్ దినేష్, జ్యోతిరాణి, చింటు, శ్రీను. కృపాకర్, అనూష, అరుణ, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గుత్తా సుఖేందర్‌రెడ్డి

*చింతపల్లి, ప్రభాతవార్త :*

చింతపల్లి మండలం మాల్ పట్టణ కేంద్రంలోని జయ ఫంక్షన్‌హాల్‌లో శ్రీనివాస్‌రెడ్డి, వింజమూరు రవి, జిట్టే రవి, బాధపెల్లి నిరంజన్‌గౌడ్, పులి రాజుగౌడ్, నట్వ గిరిధర్, గడ్డం శేఖర్, మాస భాస్కర్, జిట్ట జగదీష్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాల బాలికకు గోల్డ్‌మెడల్

**కాళేశ్వరం, జనవరి 4, ప్రభాతవార్త**

గిరిజన ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న టి.శ్రీవిద్య కంప్యూటర్ అమెజాన్ మూండ్ స్పార్క్ ప్రోగ్రాంలో అద్భుత ప్రదర్శన కనబర్చినందుకుగాను గిరిజన పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు సునీతకు అమెజాన్ సంస్థ యాజమాన్యం గోల్డ్ మెడల్‌తో పాటు బ్యాగులు పంపించడం జరిగిందన్నారు. అద్భుత ప్రదర్శన కనబరిచిన శ్రీవిద్యకు ప్రధానోపాధ్యాయురాలు



మెడల్ బహుకరించారు. అలాగే ఎనిమిది ఏడవ తరగతి చదువుతున్న జె.హర్షిణీ, టి.శాన్విత, మహాలక్ష్మీ, అశ్వితకు బ్యాగులు అందజేశారు. ఇట్టి ప్రదర్శన కనబరిచిన విద్యార్థినీలకు మైండ్ స్పార్క్, మానిటర్స్ అనే బిరుదు ఇవ్వడం సంతో షకరమైన విషయం అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీశైలం, నాగేశ్వర్ రావు, రాజేందర్, జ్యోతి, స్వాతి, ఈశ్వరి, భారతి, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుపైనుండి పడి గీతాకార్మికుడికి గాయాలు

**చెన్నారావుపేట, జనవరి 4, ప్రభాతవార్త**



తాడిచెట్టుపై నుండి పడి గీతాకార్మికుడికి గాయాలైన సంఘటన మండలంలోని సూరిపల్లి గ్రామంలో గురువారం నెలకొంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కొత్తకొండ రాజు అనే గీతాకార్మికుడు తన రోజువారి దినచర్యలో భాగంగా ఉదయం కల్లుగీసేందుకు తాటివనం వెళ్లాడన్నారు. చెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాధవశాత్తు జారి క్రిందపడిపోయాడన్నారు. దీంతో గాయపడిన బాధితున్ని నర్సంపేటలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారన్నారు. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉందని వారు తెలిపారు. కాగా గాయపడ్డ బాధితున్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక గీతాకార్మికులు కోరుతున్నారు.

## నూతన ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



**దుగ్గొండి, జనవరి 4, ప్రభాతవార్త**

మండలంలోని మమ్మదాపురం గ్రామానికి చెందిన వంగేటి నాగమణి అశోక్‌కుమార్ నిఖిల్ దీక్షల వివాహం గురువారం మండలంలోని పీడీఆర్ గార్డెన్‌లో జరిగింది. ఈ వివాహానికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరైన నూతన వదూవరులను ఆశీర్వదించి అక్షింతలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, నాయకులు, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, గుండెకారి రంగారావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ది దంపతులు

**నెక్కొండ, జనవరి 4, ప్రభాతవార్త**

మండలంలోని వాగ్యనాయక్‌తండా గ్రామం నందు జరిగిన నెక్కొండ మండల జడ్పిటిసి లావుడ్య సరోజన- హరికిషన్‌నాయక్ సోదరుని కుమారుడు స్వామినాయక్ చౌహాన్ భూమికల వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమేష్, మండల పార్టీ అధ్యక్షులు సంగాని సూరయ్య, మాజీ వైస్ ఎంపిపి దొనికెల సారంగపాణి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, క్లస్టర్ బాధ్యులు, పార్టీ ముఖ్య నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలి



**కేసముద్రం, జనవరి 4, ప్రభాతవార్త**

కొన్ని మాసాలుగా కేసముద్రం టౌన్‌లో చోటు చేసుకుంటున్న దొంగతనాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ వంశీధర్ కోరారు. ఈమేరకు మండలంలో ప్రజలకు అవగాహన కలిగించే విధంగా పోలీసులు గ్రామగ్రామాన ప్రచారం నిర్వహించారు. ఆటోలో తిరుగుతూ మైకుల ద్వారా ప్రజలను అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇళ్లకు తాళాలు వేసి గ్రామాలకు వెళ్లేవారు పక్కింటి వారికి చెప్పాలని లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే కూడా వెంటనే పోలీసులకు తెలపాలని కోరారు. కానిస్టేబుళ్లు రాజు, సత్యనారాయణ తదితరులు ఈ అవగాహనప్రచారంలో పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

**కేసముద్రంరూరల్,జనవరి4,ప్రభాతవార్త**

మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నాల్గొవరోజు అంగరిలీఫ్ కార్యక్రమాన్ని లయన్‌ఫాస్ట్ జెడ్ సి ఎర్నం శ్రీరాములు తల్లి ఎర్నం నర్సమ్మ జ్ఞాపకార్థం గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ పరంకుశం శ్రీహరి, లయన్ చాటర్ ప్రసిడెంట్ డాక్టర్ కె.చంద్రశేఖర్, మారం సమ్మిరెడ్డి, వెంకటేష్, దాసరి అశోక్, సర్పంచ్ నాగలి జ్యోతి శ్రీనివాస్, బీరం గోపాల్‌రెడ్డి, బాలాజీరెడ్డి, వెంకటేశ్వర్లు, కర్పూరపు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బావిలో దూకి మహిళ ఆత్మహత్య

**పరకాల, జనవరి 4, ప్రభాతవార్త**

వ్యవసాయ బావిలో దూకి ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు... గ్రామానికి చెందిన గుర్రాల సుగుణ(65) గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నది. ఈ క్రమంలో మనస్థాపం చెందిన సుగుణ వెల్లంపల్లి గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని బావిలో నుంచి తీసి పోస్టుమార్టంకు తరళించారు. భర్త నర్సయ్య ఫిర్యాదు మేరకు పరకాల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వెంకటరత్నం తెలిపారు.



## నేరాలు-దారుణాలు

## నేడు కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

**-తాసీల్దార్ పి.శ్రీనివాస్ వెల్లడి**

**మల్హార్‌రావు, జనవరి 4, ప్రభాతవార్త**



మండలకేంద్రమైన తాడిచర్లలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపిపి చింతలపల్లి మలహర్ రావు చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరగనుందని తాసీల్దార్ శ్రీనివాస్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి మంజూరైన 45మంది లబ్దిదారుల చెక్కుల పంపిణీ జరుగుతుందని, ఇట్టి కార్యక్రమానికి లబ్దిదారులు బ్యాంకు పాసుబుక్, ఆధార్ కార్డు తీసుకొని సకాలంలో హాజరు కావాలని కోరారు.

## పది విద్యార్థులు ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలి..

**-డిసిఈబి సెక్రటరీ ఒంటేరు చంద్రశేఖర్**

**రేగొండ, జనవరి 4, ప్రభాతవార్త**



పదవ తరగతి విద్యార్థులు ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలని డిసిఈబి సెక్రటరీ ఒంటేరు చంద్రశేఖర్ అన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని రంగయ్యపల్లి, రేగొండ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను ఎంఈఓ వేల్పుల ప్రభాకర్‌తో కలిసి డిసిఈబి సెక్రటరీ ఒంటేరు చంద్రశేఖర్ పరిశీలించారు. ఈసందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ..ఉదయం 8:30గంటల నుండి 9:30 వరకు, సాయంత్రం 4:45నుండి 5:45గంటల వరకు పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు అందిస్తున్న నాణ్యమైన విద్యాను క్రమశిక్షణతో నేర్చుకోవాలన్నారు. ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని పదవ తరగతిలో 10/10జిపిఏ పాయింట్లతో 100% ఉత్తీర్ణత స్థాధించాలని విద్యార్థులకు సూచించారు. ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

## జాతీయస్థాయి బాడ్మింటన్ పోటీలకు కానిస్టేబుల్ సతీష్ ఎంపిక

**గణపురం, జనవరి 4, ప్రభాతవార్త**



డిసెంబర్ నెల 23, 24, 25తేదీలలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని బాలానగర్ హెచ్‌ఐఎల్ క్రీడామైదానంలో జరిగినటువంటి తెలంగాణ రాష్ట్ర స్థాయి 69వ సీనియర్ బాల్ బ్యాట్మెంటన్ ఛాంపీయన్ పోటీలలో ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టు నుండి గణపురం మండలకేంద్రంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కంచెర్ల సతీష్ క్రీడలో పాల్గొని విజయం సాధించి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. అనంతరం జాతీయస్థాయిలో మహారాష్ట్రలో ఈనెల 6నుండి 10వ తేదీలలో జరగబోయే జాతీయస్థాయి పోటీలలో సతీష్ జాతీయస్థాయి బాల్ బ్యాట్మింటన్ ఎంపికైన సతీష్‌కు బ్యాడ్మింటన్ అసోసి యేషన్ అధ్యక్షులు బి.రవీందర్, జనరల్ సెక్రటరీ వీరన్న, సెలక్షన్ అసోసి యేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయి ఎంపికకు సహకరించిన వరంగల్ బాల్ బ్యాట్మెంటిన్ అసోసి యేషన్ జనరల్ సెక్రటరీ వీరన్నకు, సభ్యులకు కానిస్టేబుల్ సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

**పరకాల, జనవరి 4, ప్రభాతవార్త**

నడికూడ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.గ్రామంలో అనేక సమస్యలు పేర్కొని ఉన్నాయని పలు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించినట్టుగా తెలిపారు.గ్రామంలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని గ్రామ అభివృద్ధికి నా సహాయసహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే చెప్పినట్టుగా తెలిపారు.ఈ సందర్భంగా సమస్యలను తెలిపిన వెంటనే స్పందించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఏండిగ రాజేశ్వర్‌రావు, దుప్పటి ఐలయ్య, జీల కుమారస్వామి, రావుల సురేష్, అట్టెం బాబు, తాళ్లపల్లి యుగేందర్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ విద్యాపరంగా సమస్యలు పరిష్కరించాలి

**-టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి**

**-రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభ పోస్టర్ ఆవిష్కరణ**



రేగొండ, జనవరి 4, ప్రభాతవార్త

గత పదేండ్లుగా విద్యా, ఉపాధ్యాయ రంగంలో పేరుకుపోయిన ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని రూపిరెడ్డి, జగ్గయ్యపల్లి, రేగొండ, భాగీర్థిపేట ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించారు. చిన్నకోడేపాక ఉన్నత పాఠశాలలో ఖమ్మంలో నిర్వహించే రాష్ట్ర విద్య వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయుల భద్రతకు పెనుముప్పుగా ఉన్న కాంట్రిబ్యూటరి ఫెన్షన్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పాత ఫెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఫిబ్రవరి నెలలో ఖమ్మం జిల్లాలో జరిగే రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలకు ఉపాధ్యాయులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈమహాసభలలో సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్యారంగా, సాంస్కృతిక రంగాల అంశాల మీద చర్చ ఉంటుందన్నారు. ఉపాధ్యాయులను చైతన్యవరుస్తూ భవిష్యత్తు ఉద్యమాలకు సన్నద్ధం చేయడంలో భాగంగా ఈమహాసభలను జరుపుతున్నామని తెలిపారు. టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బానోతు సేవా నాయక్ మాట్లాడుతూ..గత ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో చర్చించకుండా 317జీఓను ఆగామాగం అమలు చేయడం వల్ల వందలాది ఉపాధ్యాయులు తమ స్థానికతను కోల్పోయి ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా 317జీఓ బాధితులకు వెంటనే న్యాయం చేయాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను ఆర్థిక బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రతి పాఠశాలకు కనీసం ఒక స్కావెంజర్ను ఏర్పాటు చేసి పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణను చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి గువ్వాడ జగపతిరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఆలేటి సాంభయ్య, నాయకులు ఇప్పకాయల కుమారస్వామి, కొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఎలాంటి చెడు అలవాట్లకు లోను కావద్దు

**-రేగొండ ఎస్సై నసుగంటి శ్రీకాంత్ రెడ్డి**



రేగొండ, జనవరి 4, ప్రభాతవార్త

విద్యార్థులు ఎలాంటి చెడు అలవాట్లకు లోను కావద్దని ఎస్ఐ నసుగంటి శ్రీకాంత్ రెడ్డి సూచించారు. గురువారం సాయంత్రం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులతో పోలీసుల సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ..విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచిగా చదుకోవాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. చెడు స్నేహాలు, చెడు అలవాట్లు వదిలేయాలని, తల్లిదండ్రుల మాటలను వినాలని, మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. ఉన్నతంగా చదువుకొని, ఉద్యోగం సంపాదించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు సెల్‌ఫోన్స్ ఇవ్వొద్దన్నారు. సెల్‌ఫోన్ వాడడం వల్ల పిల్లలకు కంటి సంబంధించిన సమస్యలు వస్తాయని, జ్ఞాపక శక్తిపైన ప్రభావం చూపుతుందన్నారు. ఈసమావేశంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అవినీతి నిర్మూలనలో సహ చట్టం కీలకం..

**-నూతన కార్యలెండర్‌ను ఆవిష్కరించిన తాసిల్దార్ శ్రీనివాస్**



మల్హర్‌రావు, జనవరి 4, ప్రభాతవార్త

అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని తాసిల్దార్ పిప్పిరి శ్రీనివాస్ అన్నారు. మండలకేంద్రమైన తాడిచర్ల తహశీల్దార్ కార్యాలయంలో గురువారం సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ..అవినీతికి అడ్డుకట్ట వేసేందుకు సమాచార హక్కు చట్టం చట్టాన్ని ఆయుధంగా వినియోగించుకొని ప్రతి ఒక్కరూ అవినీతి నిర్మూలనకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. అవినీతి అక్రమాలను ఎదుర్కోనేందుకు యువత, రైతులు, ప్రజలు సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకొని పేద ప్రజలకు న్యాయం చేసే విధంగా ముందుకు నడవాలని, ఈచట్టాన్ని దుర్వినియోగం కాకుండా చూడవలసిని బాధ్యత అందరిపై ఉందన్నారు. సమాచార హక్కు రక్షణ చట్టం మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ మాట్లాడుతూ..పాలనలో పారదర్శకత అధికారులు జవాబుదారీతనం ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు చొప్పరి రాజయ్య, ప్రధాన కార్యదర్శి శేనిగల లక్ష్మణ్, కార్యదర్శి బండి సుధాకర్, ఎస్‌ఓ శివ పాల్గొన్నారు.

# దుర్గంధం వెదజల్లుతున్న డంపింగ్ యార్డ్..



కాళేశ్వరం, జనవరి 4, ప్రభాతవార్త

కాళేశ్వరం గ్రామ పంచాయతీలోని పలుగుల నుండి కాళేశ్వరం వెళ్లే రహదారి పక్కనే పాలకవర్గం సభ్యులందరు కలిసి గతంలో డింపింగ్ యార్డ్ కోసం స్థలం కేటాయించడం జరిగింది. కాళేశ్వరం గ్రామ పరిధిలోని పన్నెండు వార్డుల చెత్త చెదారాన్ని గ్రామ పంచాయతీకి చెందిన ట్రక్కు ద్వారా రోజు డంపింగ్ చేయ్యడం జరుగుతుంది. ఇంత వరకు బాగానే ఉన్న చికెన్ సెంటర్ నిర్వాహకులు మాత్రం అంతా మాఇష్టం అనే చందంగా వ్యవహరిస్తున్నారు. మాంసం దుకాణాల నుండి వ్యర్థాలను రోడ్డుపైనే పడేస్తున్నారు. దక్షిణకాశీగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి సన్నిధానానికి నిత్యం వేయిల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ముక్తీశ్వర స్వామి దేవాలయానికి అనుసంధానమైన శ్రీ ఆదిముక్తీశ్వర దేవాలయం పక్కనే డంపింగ్ యార్డ్ ఉండడంతో దర్శనానికి వచ్చే భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో నివసించే ప్రజలు రోగాల భారిన పడే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు తీసుకోవాలని పాలకవర్గాన్ని కోరుతున్నారు. అలాగే నిత్యం ఇసుక క్వారీలో రోజువారి కూలీకోసం వెళ్లాలంటే డంపింగ్ యార్డు దగ్గర కుక్కలు పందులతో భయాందోళనకు గురౌతున్నామని గ్రామానికి దూరంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయ్యాలని గ్రామస్థులు, భక్తులు కోరుతున్నారు.




## విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిస కావొద్దు

**-చిట్యాల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వేణు చందర్**



గణపురం, జనవరి 4, ప్రభాతవార్త

నేటి సమాజంలో విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని చిట్యాల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వేణుచందర్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో స్థానిక ఎస్సై మచ్చ సాంభమూర్తితో కలిసి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడారు. యువకులు గంజాయి, డ్రగ్‌కు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ గంజాయి సరఫరాకు సహకరించిన బానిసైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా ఆన్‌లైన్ క్లాసుల పేరుతో మొబైల్ వినియోగించుకున్న విద్యార్థులకు తప్పుడు మేసేజ్‌లు పంపించి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అనేక మోసాలకు పాల్పడుతున్నారని, ఎవరూ కూడా వాటి ప్రలోభాలకు గురికాకకుండా ఉండాలని తెలిపారు. విద్యార్థులు ఉన్నతమైన చదువు చదివి తన తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకుని రావాలని సందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమన్, ఉపాధ్యాయులు సదానందం, నవీన్, చైతన్య, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో ప్రజాపాలన

**-దరఖాస్తులు స్వీకరించిన ఎంపిపి, జడ్పీటీసీ**



మల్హర్‌రావు, జనవరి 4, ప్రభాతవార్త

మండలంలోని నాచారం గ్రామంలో ప్రజాపాలన ఆరవరోజు కార్యక్రమం ఎంపిపి చింతలపల్లి మలహర్ రావు ఆధ్వర్యంలో గురువారం జరిగింది. కార్యక్రమంలో జడ్పీటీసీ ఐత కోమల-రాజిరెడ్డి, ఎంపిపి చింతలపల్లి మలహర్ రావు హాజరై మాట్లాడారు. దరఖాస్తు ఫారంలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంచాలని, ప్రతి ఒక్కరు ప్రజాపాలనలో భాగస్వామ్యన కావాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇస్తామన్న ఆరు గ్యారంటీలతో పాటు మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి అంశాన్ని అమలు చేసే బాధ్యత మంత్రి శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపిటీసీ భూక్య స్వప్న-రఘు, మాజీ ఎంపిపి ఇస్నపు రవి, సర్పంచ్ కాసాని రామయ్య, ఉపసర్పంచ్ ధరావత్ శారధ-రవి, నోడల్ అధికారి హరిత, గ్రామ స్పెషల్ ఆఫీసర్ మనీషా, వార్డు సభ్యులు తూటి దేవేందర్, గాజు రమా-శ్రీనివాస్, సప్పిడి రాజయ్య, తోకల చంద్రకళ-శ్రీనివాస్, కుమ్మరి సరిత-సదయ్య, పంచాయతీ సెక్రటరీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వోదయ మిత్రమండలితో ప్రభుత్వ పాఠశాలలకు అండగా ఉంటాం

**-సర్వోదయ వ్యవస్థాపక సభ్యుడు డా.ధాస్యం అభినవ్‌భాస్కర్**

**-ప్రతిభా పరీక్షలో గెలుపొందిన విద్యార్థులకు దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ సహకారంతో నగదు పురస్కారాలు అందజేత**



**హనుమకొండ విద్యావిభాగం, ప్రభాతవార్త :** 2013వ సంవత్సరంలో నా ముగ్గురు మిత్రులతో కలిసి విద్య రంగంలో ప్రభుత్వ పాఠశాలలను ముందు వరుసలో నిలిపేందుకు స్థాపించిన స్వచ్ఛంద సంస్థనే ఈ సర్వోదయ మిత్రమండలి అని దాని వ్యవస్థాపక సభ్యుడు 60వ డివిజన్ కార్పొరేటర్ డా.దాస్యం అభినవ్ భాస్కర్ అన్నారు. గత నెల డిశంబర్ 18న హనుమకొండ జిల్లాలోని మార్కజి, శాయంపేట్, వడ్డేపల్లి, సోమిడి ప్రభుత్వ పాఠశాలల్లో 9,10వ తరగతి విద్యార్థులకు భౌతిక, రసాయన, గణితి ఏరోస్పేస్ అంశాలలో ప్రతిభా పరీక్షను 600 మంది విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ప్రతి పాఠశాల నుండి మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన వారికి నగదు పురస్కారాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ వ్యవస్థాపక సభ్యులు దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్, 60వ డివిజన్ కార్పొరేటర్ డా.ధాస్యం అభినవ్ భాస్కర్ హాజరై ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, శాయంపేట్ ఇంచార్జ్ హెడ్ మాస్టర్ దేవమణిలతో కలిసి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతిగా రూ.2వేలు, జ్ఞాపిక, రెండో బహుమతిలో రూ.1500 నగదు పురస్కారం, జ్ఞాపిక, మూడవ బహుమతిగా రూ.1000, నగదు పురస్కారాలను ప్రత్యేక బహుమతిగా జ్ఞాప్తికను ఇలా నాలుగు పాఠశాలల విద్యార్థులకు దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ సహకారంతో ఆయన అందించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ .. 10 ఏండ్లుగా విద్య, వైద్య రంగాల్లో మా సర్వోదయ, దాస్యం ప్రణయ్‌భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్ర మాలను నిర్వహించామని, మన హనుమ కొండలో వడ్డేపల్లిని, వికారాబాద్ జిల్లాలో గొట్టిముక్కల ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకుని ఎన్నో సేవా కార్యక్రమాలను చేసుకుని నేడు నెమ్మదిగా మరిన్ని స్కూళ్ళకు మా సేవలను విస్తరిస్తున్నామని ఆయన అన్నారు. మీ బలమైన భవిష్యత్తుకు పునాది పాఠశాల కాబట్టి ఈ స్థాయిలో మీరు ఇంత గొప్పగా మేము నిర్వర్తించిన టాలెంట్ టెస్టలో అన్ని ప్రాంతాల్లో కంటే మాన మార్కజి పాఠశాల విద్యార్థి విశ్వతేజ ఉత్తమ ప్రతిభ కనపర్చడం ఈ కార్యక్రమం నిర్వహిఒచినందుకు నాకు గర్వంగా ఉందని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో ఈ నాలుగు పాఠశాలలకు అన్ని రకాలుగా చేదోడు వాదోడుగా ఉంటామని, ఇలాంటి పరీక్షలు ఇంకెన్నో నిర్వహిస్తామని ఆయన తెలిపారు. అలాగే ప్రతిభా పరీక్షలో పాల్గొన్న, గెలుపొందిన విద్యార్థులు తన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాల ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయురాలు దేవమణి మాట్లాడుతూ .. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అండగా నిలుస్తున్న సర్వోదయ మిత్రమండలి, అలాగే ఒక ఉపయుక్త ప్రతిభా పరీక్షను నిర్వహించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యార్థులకు చాలా ఉపయోగకరమైన అంశాలతో కూడిన పరీక్షను తమ విద్యార్థులకు నిర్వహించినందుకు సర్వోదయ టీంను ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, రాజిరెడ్డి, సదానందం, సర్వోదయ బాధ్యులు పిన్నింటి విజయ్‌కుమార్, మోడెం రాజేష్, మద్దెల కార్తీక్, చంచు కార్తికేయ, శివ, యువత కొల్లూరి ఆదిత్య, అభిలాష్, బయ్య కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




## అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలి



**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తంలోని ఐదు రకాల గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. గురువారం పరకాల నియోజకవర్గం పరిధిలోని పెంచికల్‌పేట గ్రామంలో అభయహస్తం, ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి జి.రామ్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి బి.రాజేందర్, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమేమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను, ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాల కోసం అర్హులైన వారందరు ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం గ్యారంటీలను అర్హులైన ప్రజలకు అందజేందుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని డిసెంబర్ 28వ తేది నుండి జనవరి 6వ తేది వరకు నిర్వహిస్తుందన్నారు. ఒకే దరఖాస్తు పత్రంలో వివిధ పథకాలను దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలను దరఖాస్తు చేసుకునేందుకు ఆఖరు తేది అయిన జనవరి 6వ తేది నాటికి ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామ సర్పంచ్ కోరె లలిత, అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపిపి సుమలత, డ్పిటిసి రాధిక, ఎంపిటిసి మమత, ఎంపిడివో శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు ఇతర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ములుపులతో బెంబేలు

**-కానరాని సూచికమోర్డులు**

**-రోడ్డుకు ఇరువైపులా పెరిగిన ముళ్ల పొదలు**

**-ఇబ్బందులు పడుతున్న వాహనదారులు**



**పరకాల-ప్రభాతవార్త:** మండలంలోని గ్రామాలకు వెళ్లే రహదారుల్లో ఉన్న మలుపులు ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. ఈ మలుపులు వద్ద తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. మండల పరిధిలోని పరకాల నుండి నార్లపూర్, మొగుళ్లపల్లి రోడ్డుపై ఉన్న మలుపులు ప్రమాదాలకు ఆనవాళ్లుగా నిలుస్తున్నాయి. రెండు రహదారులలో ఉన్న రోడ్డు, అడుగడుగునా మలుపులు తిరగి ఉంది. దీంతో పాటు రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలు, పిచ్చి మొక్కలు పెరిగి రోడ్డుపైకి వస్తున్నాయి. మలుపుల వద్ద ముళ్లపొదలు అడ్డుగా ఉండడంతో ఎదురుగా ఉన్న వాహనం దగ్గరికి వచ్చేంతవరకు కనబడకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గతంలో ఈ మలుపుల వద్ద వాహనాలు ఢీకొని పలువురు గాయాలపాలు కాగా ఒకరు కోమాలోకి వెళ్లిపోయారు. పగలే ఈ రోడ్డుపై వాహనాలను నడిపేందుకు జంకుతున్న వాహనాదారులకు రాత్రిళ్లు మరింత ఇబ్బందిగా మారింది. పరకాల నుంచి మొగుళ్లపల్లి వరకు రోడ్డుపై పలుచోట్ల మలుపులు ఎక్కువగా ఉన్నాయి. దీంతో పాటు పొదలు, చెట్లు పెరగడంతో దారి సరిగ్గా కనిపించని పరిస్థితి ఏర్పడింది. ఈ మలుపుల వద్ద వాహనదారులు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదానికి గుర య్యే అవకాశం ఉంది. గత రెండేళ్ల క్రితం ఆర్‌అండ్ బి సిబ్బంది రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్లపొదలు తొలగించారు. ప్రస్తుతం అవి పెరిగి పెద్దవి కావడంతో వాహనదారులకు తిప్ప లు తప్పడం లేదు. ఇదిలా ఉండగా మలుపులను సూచించే బోర్డులను కూడా ఈ రహదారిపై ఏర్పాటు చేయలేదు. ఈ రోడ్డు గుండా నాగారం, రంగాపురం, ఇస్సిపేట తదితర గ్రామాలకు వాహనదారులు రాకపోకలు సాగిస్తారుఅధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలను తొలగించడంతో పాటు సూచిక బోర్డు లను ఏర్పాటు చేసి ప్రమాదాలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## గృహలక్ష్మి బిల్లులు మంజూరు చేయాలి



**ప్రభాతవార్త-బాలసముద్రం:** బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకంలో పరకాల నియోజకవర్గంలో నూతనంగా ఇండ్లు నిర్మాణం చేపట్టిన 3వేల మంది లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేయాలని, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభయహస్తం మేనిఫేస్టోలోని ఆరు గ్యారంటీల్లోని ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల్లోకి చేర్చి రూ.5లక్షల ఆర్థిక సహాయం అందజేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ని కలిసి కోరారు. గృహాళక్ష్మి పథకంలో రూ.3లక్షల ఆర్థిక సహాయం అందుతుందని ఉద్దేశంతో లబ్ధిదారులంతా పాత గృహాలు, కూల్చేసి నూతన ఇండ్ల నిర్మాణం చేపట్టారని తెలిపారు. ప్రతి లబ్ధిదారుల ఇంటికి అధికారులు నేరుగా పరిశీలించి మంజూరు పత్రాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఇప్పుడు ప్రభుత్వం మారగానే గృహలక్ష్మి పథకం రద్దు చేసినట్లు ఉత్తర్వులు విడుదల చేశారు. మల్లి కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని ప్రకటిస్తే ప్రస్తుతం పురోగతిలో ఉన్న ఇండ్ల లబ్ధిదారులు రోడ్డున పడుతారని తెలిపారు. ఇండ్లులేని నిరుపేదల పరిస్థితి దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకోవాలని అన్నారు.

## హాకీ క్రీడాకారుడుని అభినందించిన సీపీ

**ప్రభాతవార్త- బాలసముద్రం:**



జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్‌లో హాకీ క్రీడలో రాణించిన విద్యార్థిని వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌తా అభినందించారు. సుబేదారి ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ అబ్దుల్ షూకుర్ తనయుడు మహమ్మద్ అబ్దుల్ హన్నన్ గత నెల డిసెంబర్ 28 నుంచి జనవరి 1వ తేది వరకు మధ్యప్రదేష్ రాష్ట్రం గ్వాలియార్ జరిగిన జాతీయ స్కూల్ గేమ్స్‌లో తెలంగాణ రాష్ట్రం తరుపున హాకీ క్రీడలో పలు పోటీల్లో పాల్గొని తెలంగాణ హాకీ జట్టు గెలుపులో కీకలంగా నడిచాడు. ఈ సందర్భంగా క్రీడల శాఖ జారీ చేసిన సర్టిఫికెట్స్‌ను వరంగల్ పోలీస్ కమీషనర్ హాకీ క్రీడాకారుడు హనన్నన్ అందజేశారు. ఈ సందర్భంగా క్రీడల శాఖ జారీ చేసిన సర్టిఫికెట్‌ను వరంగల్ పోలీస్ కమీషనర్ హాకీ క్రీడాకారుడు హాన్నన్ అందజేశారు. ఈ సంరద్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ తమ పిల్లలను చదువుతో పాటు క్రీడల్లో రాణించే విధంగా ప్రోత్సహించాలని, ముఖ్యంగా నిరంతరం విధులు నిర్వహిస్తూనే తన కుమారుడిని క్రీడల్లో రాణించే విధంగా ప్రోత్సహించిన సుబేదారి ఇన్‌స్పెక్టర్ షకూర్‌ను పోలీస్ కమీషనర్ అభినందించారు.

## వధూవరులను ఆశీర్వదించిన జంగా రాఘవరెడ్డి



**ప్రభాతవార్త- బాలసముద్రం:** మండలంలోని మడికొండ సుశీల గార్డెన్స్‌లో కాయిత మల్లమ్మ చేరాలు కుమారుడి వివాహ వేడుకలలో మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు తొట్ల రాజుయాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రపు కోటేశ్వర్, కాంటెస్ట్ కార్పొరేటర్లు వస్కుల శంకర్, సందెల విజయ్‌కుమార్, డివిజన్ ప్రెసిడెంట్ వస్కుల శ్రీను, కొప్పుల నవీన్, సత్యవరం, మధూకర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మడికొండలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో కతోకల మహేందర్‌రెడ్డి కుమారుడు తోకల అభిలాష్ అనూష్మరెడ్డి వివాహ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రపు కోటేశ్వర్, సిటీ వైస్ ప్రెసిడెంట్ జగదీశ్వర్‌రెడ్డి, కాంటెస్ట్ కార్పొరేటర్లు వస్కుల శంకర్, సందెల విజయ్‌కుమార్, డివిజన్ ప్రెసిడెంట్ వస్కుల శ్రీను, కొప్పుల నవీన్, సత్యవరం, మధూకర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## టీపీయూఎస్ చిల్పూరు క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) చిల్పూరు మండల శాఖ ఆధ్వర్యంలో 2024 క్యాలెండర్, డైరీలను జడ్పీహెచ్ఎస్ పల్లగుట్ట పాఠశాల పాఠశాల యందు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మారుజోడు నర్సింఘరావు ఆధ్వర్యంలో జీహెచ్ఎం పల్లగుట్ట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, కే.నర్సింహారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు క్రాంతి కృత్యాత్మ, మూర్తి, పాఠశాల ఉపాధ్యాయ బృందం రాంమూర్తి, చంద్రశేఖర్‌రెడ్డి, వి.లక్ష్మి, బి.లక్ష్మి, వనజా, రాణి, రోజ, రమాదేవి పాల్గొన్నారు.

# మేడారం భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**రాష్ట్ర హెల్త్ అండ్ పబ్లిక్ సంచాలకులు**

**రవీందర్ నాయక్**

**ములుగు, జనవరి 4, ప్రభాతవార్త :**
మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుటకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ రాష్ట్ర హెల్త్ అండ్ పబ్లిక్ సంచాలకులు రవీందర్ నాయక్ అధికారులను ఆదేశించారు. ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మేడారం జాతర అధికారి డా. అల్లెం అప్పయ్య అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లా, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా వైద్య అధికారుల సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ అండ్ హెల్త్ సంచాలకులు రవీందర్ నాయక్ మాట్లాడుతూ మేడారం జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జాతర సమయంలో అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు. మేడారం జాతర ఎంతో




ప్రత్యేకమైందని జాతరకు ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారని, ఇలాంటి ప్రాంతంలో వైద్య సేవలు అందించడం అతి ముఖ్యమైనదని తెలిపారు. జాతర సమయంలో విధులలో ఉండే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అధికారుల మధ్య సమన్వయం ఎంతో అవసరం అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన మేడారం నోడల్ ఆఫీసర్ డా. అల్లెం అప్పయ్య మాట్లాడుతూ మేడారం జాతరలో విధులు నిర్వహించడానికి అంత సంసిద్ధం చేసుకుంటున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న వైద్య అధికారుల సహాయ సహకారాలు ఉండాలని కోరారు. వివిధ జిల్లాల్లో పనిచేసే వైద్య అధికారులను జాతర సమయంలో ప్రత్యేక వైద్య సేవలు అందించే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని రాష్ట్ర పబ్లిక్ అండ్ హెల్త్ సంచాలకులను కోరారు. గతంలో జరిగిన జాతరలను దృష్టిలో ఉంచుకొని ఇప్పుడు జరగబోయే జాతరలో 9 విభాగాలకు చెందిన ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని, 2022 లో జరిగిన జాతరలో రెండు లక్షల మంది భక్తులకు పైగా ఓపి సేవలు అందించామని, 2024 లో జరిగే జాతరకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వైద్యాధికారులు డా. సాంబశివరావు, డా. ప్రశాంత్ డా. రమణ, డా. మధుసూదన్, డా. శిరీష, డా. అంబరీష్, ములుగు జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రా వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## పెండింగ్ మెస్ బిల్లులు చెల్లించాలని ఆర్డీఓకు వినతి

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్**

**ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి**




**ములుగు, జనవరి 4, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్నటువంటి హాస్టల్స్ విద్యార్థుల మెస్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుగులోతు రమేష్ నాయక్, టి.ఎల్ రవి అన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఆర్డీవో కు వారు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుగులోతు రమేష్, టి.ఎల్ రవిలు మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ గురుకులాలలో గత ఐదు నెలల నుండి 5,485 కోట్ల రూపాయలు మెస్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. విద్యార్థులు చాలీ చాలని సౌకర్యాలతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెల్ఫేర్ హాస్టల్స్ కు సంబంధించిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రవి తేజ, జిల్లా కమిటీ సభ్యులు బాలు, స్వామి, బైరేష్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ములుగులో జాబ్ మేళా

**అపోలో హోమియో హెల్త్ కేర్**

**ప్రైవేటు కంపెనీలో ఉద్యోగాలు**


**జిల్లా ఉపాధి అధికారి కుమారస్వామి**

**ములుగు, జనవరి 4, ప్రభాతవార్త :**
నిరుద్యోగులకు ఉపాధి కల్పన కోసం ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు కల్పించుటకై నేడే ములుగు జిల్లా కేంద్రంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని ములుగు జిల్లా ఉపాధి అధికారి కుమార స్వామి తెలిపారు. ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాకు హాజరై సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అపోలో హోమియో హెల్త్ కేర్ ప్రైవేటు కంపెనీ లో ఉన్న ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకొని ఎంపిక కోసం జాబ్ మేళాకు హాజరు కావాలని అన్నారు. ఇట్టి ఉద్యోగాలకు ఏఎన్ఎం, జిఎన్ఎం, బిఎస్సీ నర్సింగ్ చదివిన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. అపోలో హోమియో కేర్‌లో దరఖాస్తు చేసుకొనే వారు 24 సంవత్సరాల నుండి 30 ఏళ్ల వరకు ఉండాలని, ఏఎన్ఎం, డిఎన్ఎం పోస్టులు మొత్తం 50 ఉన్నాయని, జీతం నెలకు రూ. 9000 లు అని, హైదరాబాద్‌లో పనిచేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన నిరుద్యోగ అభ్యర్థులు తమ బయోడేటా తో పాటు విద్యార్హతల సర్టిఫికేట్ జిరాక్స్ కాపీలతో తేదీ 5న ఉదయం 11 గంటలకు ములుగు జిల్లా ఉపాధి కార్యాలయం నందు జరిగే జాబ్ మేళాకు హాజరుకావాల్సిందిగా ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 8297338888 సెల్ ఫోన్ నెంబరు కు సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

## మత్తడి నాలాను పరిశీలించాలి!

**-బిజెపి కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి**

**పరకాల, జనవరి 4, ప్రభాతవార్త**
పరకాల పట్టణంలోని దామెర చెరువు మత్తడి నాలాను పరిశీలించి వంతెన నిర్మాణం చేపట్టాలని బిజెపి పార్టీకి చెందిన 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి, పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతితో కలిసి గురువారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.లోతట్టు ప్రాంతాలైన శ్రీనివాస కాలనీ, మమత నగర్ ప్రజలు రోజూల తరబడి ఇండ్ల నుంచి బయటికి రాలేని దుస్థితి ఉంటుందని వివరించారు.గత సంవత్సరం టిఆర్ఎస్ ప్రభుత్వం రూ.13 కోట్ల కాలువ నిర్మాణ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు.ఆ పనులను మధ్యలోనే నిలిపి వేశారని,కాలనీవాసుల అభిప్రాయాలను సేకరించకుండా ప్రధాన రోడ్డు నుండి కాలనీకి వెళ్లే దారిలో కాల్వపై వంతెనను ఎత్తులో నిర్మాణం చేశారన్నారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పరిశీలించి ఎలాంటి సమస్య ఏర్పడకుండా నిర్మాణ పనులు తిరిగి చేపట్టాలని కోరారు.



## గృహలక్ష్మి లబ్ధిదారులకు న్యాయం చేయాలి

**-జిల్లా కలెక్టర్‌ను కోరిన పరకాల మాజీ ఎమ్మెల్యే**

**పరకాల, జనవరి 4, ప్రభాతవార్త**



బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో చేపట్టిన గృహలక్ష్మి పథకంలో పరకాల నియోజవర్గంలో నూతనంగా ఇండ్లు నిర్మాణం చేపట్టిన 3000 మంది లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేయాలని,అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభయహస్తం మేనిఫెస్టోలోని 6 గ్యారెంటీలను ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులల్లోకి చేర్చి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేయాలని గురువారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్‌ను కలిసి కోరారు.ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ గృహలక్ష్మి పథకంలో రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని ఉద్దేశంతో లబ్ధిదారులంతా పాత గృహలు కూల్చేసి అప్పులుచేసి నూతన ఇండ్ల నిర్మాణం చేపట్టారని తెలిపారు.ప్రతి లబ్ధిదారుల ఇంటికి అధికారులు నేరుగా పరిశీలించి మంజూరు పత్రాలు అందజేయడం జరిగిందన్నారు.ఇప్పుడు ప్రభుత్వం మారగానే గృహలక్ష్మి పథకం రద్దు చేసినట్లు ఉత్తర్వులు విడుదల చేశారు.తిరిగి నూతనంగా దరఖాస్తు చేసుకోవాలని ప్రకటిస్తే ప్రస్తుతం పురోగతిలో ఉన్న ఇండ్ల లబ్ధిదారుల రోడ్డున పడుతారని తెలిపారు.ఇండ్లు లేని నిరుపేదల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకోవాలని అన్నారు.

## మత్తును వీడనాడి.. ఎంచుకున్న లక్ష్యాలను అధిగమించాలి

**-కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు**

**మహముత్తారం, జనవరి 4, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహ ముత్తారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్, దొబ్బలపాడ్‌లో గల మోడల్ పాఠశాలను గురువారం కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు సందర్శించారు. ఈసందర్భంగా సిఐ రంజిత్ రావు యువతను ఉద్దేశించి మాట్లాడారు. యువకులు గంజాయి, డ్రగ్స్ కు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ గంజాయి సరఫరాకు సహకరించిన బానిసైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా ఆన్‌లైన్ క్లాసుల పేరుతో మొబైల్ వినియోగించుకున్న విద్యార్థులకు తప్పుడు మేసేజ్‌లు పంపించి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అనేక మోసాలకు పాల్పడుతున్నారని, ఎవరూ కూడా వాటి ప్రలోభాలకు గురికాకుండా ఉండాలని తెలిపారు. విద్యార్థులు ఉన్నతమైన చదువు చదివి తన తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకుని రావాలని సందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమంలో మోడల్ పాఠశాల సిబ్బంది, స్థానిక యువత, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎన్పీడీసీఎల్ చైర్మన్ అండ్ ఎండీ ములుగుకు రాక

**సాదరంగా ఆహ్వానం పలికిన ఐఎన్‌టియుసి 327**

**శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్‌టియుసి నాయకులు**



**ములుగు, జనవరి 4, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ పాలనలో ఎన్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటి సారిగా ములుగు జిల్లాకు వచ్చిన కర్నాటి వరుణ్ రెడ్డి ని ఐఎన్‌టియుసి 327 సంఘం ఆధ్వర్యంలో నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఆక్సిజన్ ఇచ్చే మొక్కను అందించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి 327 సంఘం ములుగు జిల్లా నాయకులు డి. రామచంద్రయ్య, ఉదయ భాస్కర్, కోడెల సత్యనారాయణ, డివిజన్ నాయకులు రాజేశ్, ఎం. వేణు, విష్ణు లతో పాటు కార్మికులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# వనభోజనాలు వద్దు టీమ్స్ మిషన్లు ముద్దు

ప్రభాతవార్త- బాలసముద్ర:

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాల్లో ఒకటైన మహాలక్ష్మి పథకం అమల్లో ఆర్టీసి కండక్టర్ డ్రైవర్లు అనేక ఇబ్బందులు పడటం తెలుసుకొని అధిక సంఖ్యలో ప్రయాణికులు మహాలక్ష్మి పథకము మహిళలు అధికంగా ఉపయోగించడం వల్ల బస్సులు నడిపే డ్రైవర్లకు, జీరో టికెట్టు కొట్టడం వల్ల కండక్టర్లకి అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు డ్యూటి చేసి శారిరికంగా అలసట చెందడం వలన మరుసటి రోజు డ్యూటి చేయలేని స్థితిలో ఉంటున్నారు. దీని దృష్టిలో పెట్టుకొని వారికి కొంత ఊరట కలిగించాలనే ఉద్దేశంతో మేనేజ్మెంట్ ప్రతి డిపోలో వనభోజనాలు ఏర్పాటు చేయాలని డిపో మేనేజర్లకు ఆదేశాలు వచ్చాయి. పై ఆదేశాలను చిత్తశుద్దితో అమలు చేయాలని డిపో మేనేజర్లు ప్రయత్నం చేస్తున్నారు. కానీ కార్మికులు కార్మిక సంఘాలు, మాత్రం మాకు ఈ వన భోజనాలు వద్దంటూ వ్యతిరేకిస్తున్నారు. ఒక పక్క తమ సమస్యలు అనేక అనేకం పెండింగ్లో ఉండగా ప్రస్తుత పరిస్థితిలో ఈ వనభోజనాలు ఏంటని ప్రశ్నిసు న్నారు. తమకు డిపోల్లో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ముఖ్యంగా టీమ్స్ మిషన్లు పని చేయక డ్యూటిలో లైన్ మీద అనేక ఇబ్బం దులకు గురవుతున్నా ఎవరు పట్టించు కోవడంలేదని వాపోతున్నారు. అలాగే యూని ఫారం లేక గత మూడు సంవత్సరాల నుండి ఇబ్బంది పడుతున్నా ఎవరు పట్టించుకోలేదు అని అంటున్నారు. ఇంకా అనేక సమస్యలు ఉన్నాయని ఈ వనభోజనాలకు చేసే ఖర్చును మేనేజ్మెంట్ టీమ్స్ మిషన్లకి, యూనిఫామ్కి ఇతర వాటికి ఉపయోగిస్తే మంచదని అనేక డిపోల్లో కార్మిక సంఘ నాయకులు, కొన్ని డపోల్లో డిపో మేనేజర్లకు మెమోరాండం ఇచాచరు. ఈ జిల్లాలో కూడ అనేక మంది కార్మికులు కార్మిక సంఘ నాయకులు ఈ వన భోజనాలు వ్యతిరేకిస్తామంటూ ప్రభాతవార్తతో తెలియజేశారు. మేనేజ్మెంట్కి మాపై చిత్తశుద్ధి ఉంటే వనభోజనాలకు అయ్యే ఖర్చును వెంటనే టీమ్స్ మిషన్లకు, యూనిఫారం కొరకు ఖర్చు చేయాలని వారు తెలియజేశారు.

# బడి.. గుడి.. చెంత బ్రాండీ షాపు..!

**-అసౌకర్యానికి గురవుతున్న భక్తులు**

**-విద్యార్థుల తల్లిదండ్రులు**

**-నిబంధనలు పట్టని పరకాల ఎక్సైజ్**

పరకాల-ప్రభాతవార్త

బడి, గుడిలాంటి ప్రార్థన మందిరాల చెంత బ్రాండీ షాపులను అనుమతించకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ బ్రేఖాతర్.భూపాలపల్లి జాతీయ రహదారి రోడ్డు పక్కనే ఇటీవల నూతనంగా వైన్ షాపును ప్రారంభించారు. ఒకవైపు బడి,మరోవైపు గుడి(కనకదుర్గమ్మ దేవాలయం) ఉన్నాయి.లంచ్ అవర్లో తమ పిల్లల కోసం ఇంటి నుంచి తల్లిదండ్రులు టిఫిన్ బాక్సులు తీసుకువెళ్లి ఇస్తుంటారు.అలాగే పలువులు భక్తులు కనకదుర్గమ్మ ఆలయం వద్ద పూజలు నిర్వహిస్తుంటారు.ఉదయం పూట ఖాళీ సీసాలు ఆ ప్రాంతంలో సాక్షాత్కరిస్తుంటాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇక్కడ బ్రాండీ షాపు ప్రారంభమైనప్పటి నుంచి విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు,భక్తులు అవస్థలకు గురి అవుతున్నారని మహిళా మండలి సభ్యులు ఆరోపించిన విషయం తెలిసిందే.తాజాగా పరకాల ఎక్సైజ్ కార్యాలయంలో అధికారికి ఈ మేరకు స్థానికుడు పోతిరెడ్డి సరేష్ ఫిర్యాదు చేశారు.ఇక్కడ వైన్స్ షాపులన్నీ నిబంధనలకు విరుద్దంగా కొనసాగుతున్న అధికారులు ఎవరూ



పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. సిట్టింగ్ రూమ్లలో తుప్పు పట్టిన మూత్రశాలలు దర్శనమిస్తున్నాయి.టాయిలెట్లు అసలే కానరావు. అయినా ఎక్సైజ్ అధికారులు మాత్రం ధ్రువీకరి స్తారు. ఎంత విచిత్రమని మద్యపానప్రియులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థులపై లైంగిక వేధింపులను అరికట్టాలి

**– ఐసీడీఎస్ సీడీపీవో పద్మావతి**

**తిరుమలగిరి సాగర్, జనవరి 04, ప్రభాతవార్తః**

విద్యార్థులపై జరుగుతున్న దాడులు, లైంగిక వేధింపులను అరికట్టాలని ఐసీడీఎస్ సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. గురువారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని కస్తూరిభా పాఠశాలలో డిస్టిక్ హబ్, ఉమెన్ ఎంపవర్మెంట్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ అడ పిల్లలను పుట్టనివ్వాలి, ఎదగనివ్వాలి, అలాగే పిల్లల ఎదుగుదలకు సరైన పౌష్టికాహారం అందించాలని అమె సూచించారు. అత్యాచా రాలు, భ్రుణ హత్యలు, బాల కార్మికతను అధిగమించేంచాలంటే చదువు అనేది అయుధంగా ఎన్నుకొని లక్ష్యాన్ని చేరువుగా ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి సౌకర్యాలను



కేజీబీవీ గురుకుల, అదర్శ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్వో కవిత, టీచర్స్ సుల్తానా, పుష్పలత, సూపర్వైజర్ నాగమణి, విజయలక్ష్మి, యాదమ్మ, అంగన్వాడీ టీచర్లు రమణ, ఝాన్సీ, పుష్ప, కళావతి, పాపమ్మ తదితరులు ఉన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలన

**– మేరావత్ మునినాయక్**

**తిరుమలగిరి సాగర్, జనవరి 04, ప్రభాతవార్తః**

అరు గ్యారెంటీల అమలు ప్రజాసంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని యువజన కాంగ్రెస్ నియోజ కవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్ అన్నారు. గురువారం తిరుమలగిరి సాగర్ మండలంలోని నాయకునితండాలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అరు గ్యారెంటీ హామీలను అధికారంలోకి వచ్చిన 24 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, 10 లక్షల రూపాయలకు పెంపు వంటి రెండు గ్యారెంటీలను అమలు చేయడం జరిగిందన్నారు. మరికొన్ని గ్యారెంటీలను అమలు చేసేందుకు ప్రజల వద్దకు పాలన తీసుకొని రావడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మేరావత్ కొండ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మేరావత్ బిచ్చాలునాయక్, మేరావత్ నాగేందర్నాయక్, అధికారులు జానకిరాములు, నరేందర్, జ్యోతి, సత్యనారాయణ, కనకతార, బ్రహ్మాచారి, ముని, హరిచంద్ర, విజయ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలి

**-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు**

**మంతెన చిరంజీవి మాదిగ**

**కాటారం, జనవరి 4, ప్రభాతవార్త**



కాటారం మండలంలోని దేవరాంపల్లి, రేగులగూడెం శివారు సర్వే నంబర్ 132, 176, 183, 248గల ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని వాటిని వెంటనే నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ కాటారం మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ గురువారం ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూముల్లో కొందరు భూస్తాములు, ప్రభుత్వ ఉద్యోగులు తమ పరపతిని ఉపయోగించుకొని అక్రమ నిర్మాణాలకు తులరలేపారని ఆరోపించారు. ఎవరైనా దళిత, బహుజన పేద ప్రజలు ఇండ్లు లేక ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుంటే వెంటనే వచ్చి తొలగించే అధికారులు బడాబాబుల నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ నిమ్మకుండడంలో ఆంతర్యంమేమిటని ప్రశ్నించారు. సంబంధిత అధికారులు మాముళ్ల తీసుకోవడం వల్లనే ఈతతంగం జరుగుతున్నదని, వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో కాటారం మండల ఎమ్మార్పీఎస్ శాఖ ఆధ్వర్యంలో సంబంధిత అధికారుల కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## పెండింగ్లో ఉన్న హాస్టల్ విద్యార్థుల మెస్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి



**ప్రభాతవార్త-సుబేదారి:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి హాస్టల్స్ విద్యార్థుల మెస్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కాకతీయ యూనివర్శిటీ విద్యార్థి ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు.గురువారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, హాస్టల్స్లలో గత 5 నెలల నుండి 5,485 కోట్ల రూపాయల మెస్ బిల్లులు పెండింగ్లో ఉన్నాయన్నారు.విదార్థులు చాలి చాలని సమస్యలతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పట కైనా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి వెల్ఫేర్ హాస్టల్స్కు సంబంధించిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, జశ్వంత్, కళ్యాణ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తరలింపులో జరిమానా

**తరిగొప్పుల, జనవరి 4 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలోని అబ్దుల్నాగారం గ్రామశివారులో ఏవిధమైన ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ మట్టి తరలిస్తున్న జేసీబీ, ట్రాక్టర్ల వ్యక్తులపై జరిమానా విధించినట్లు ఎమ్మార్వో కిష్టయ్య గురువారం తెలిపారు. జేసీబీ డ్రైవర్ బానోతు అనిల్, యజమాని మూల నరేష్పై 25వేల జరిమానా, మట్టితరలించే ఐదు ట్రాక్టర్ డ్రైవర్లపై రూ.2వేలు జరిమానా విధించినట్లు ఎమ్మార్వో తెలియచేశారు.

# పాఠశాలలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

*వెంకటాపూర్, జనవరి 4, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలలను ములుగు అడిషనల్ కలెక్టర్ పి. శ్రీజ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల రిజిష్టర్లను, విద్యార్థుల రిజిష్టర్లను పరిశీలించారు. ఆయా పాఠశాలల్లోని ఉపాధ్యాయులు, సెలవు పెట్టిన ఉపాధ్యాయులు, డిప్యూటేషన్ పై వచ్చిన ఉపాధ్యాయుల గురించి అడిగి తెలుసుకున్నారు. రెండు పాఠశాలల్లోని తరగతి విద్యార్థులను పాఠాలను చదివించి, వారితో పాటు ఉపాధ్యాయులకు తగిన సలహాలు సూచనలు అందజేశారు. అలాగే విద్యార్థులకు కావాల్సిన మౌళిక వసతులు గురించి ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు కావాల్సిన మరుగు దొడ్ల సదుపాయం ఎలా ఉందని, వారికి



కావాల్సిన వసతులు కల్పించడంలో ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం రుచి కరంగా, శుచి కరంగా వండి వడ్డన చేయాలని, బ్రేక్ ఫాస్ట్ పెట్టడంలో నిబంధనలు పాటించాలని ఆమె సూచించారు. పాఠశాలలో స్వీపర్, స్కావెంజర్, అటెండర్ లేకపోవడంతో ఇబ్బంది అవు తుందని అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా జడ్పీ సీఈఓతో మాట్లాడి పంపించేందుకు చర్యలు తీసుకుంటానని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్



ప్రధానో పాధ్యాయులు చంద్రశేఖర్, గుగులోతు రాందేవ్, సర్పంచ్ గట్టు కుమార స్వామి, ఉపాధ్యా యులు ఎండీ. సర్వర్ అహ్మద్, గాయత్రి, సుధాకర్, తన్వీర్, శ్రీను ఉన్నారు.

# ప్రజాపాలన ప్రతి పేదవాడికి న్యాయం జరగాలి

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

*పరకాల, జనవరి 4, ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాల అమలులో భాగంగా ప్రజా పాలనను ప్రజల వద్దకే తీసుకురావడం జరిగిందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.గురువారం పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 21, 22 వార్డుల ప్రజా పాలన కార్యక్రమం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కమిషనర్ శేషాంజన్ స్వామి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరై లబ్దిదారుల నుంచి దర ఖాస్తులను స్వీకరించారు.ఈ ఒదర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 48 గంటల్లోనే రెండు హామీలు అమలు చేశామని,ప్రధాన ప్రతిపక్షం తీరు ఎలా ఉందో మీరే చూస్తున్నా రన్నారు. ధనిక రాష్ట్రం అంటూ ప్రగల్భాలు పలుకుతూనే అప్పుల కుప్పగా మార్చారని ఆయన వాఖ్యానించారు.శ్వేత పత్రం విడుదల ద్వారా రాష్ట్ర ఆర్థిక స్థితి ప్రజలకు తెలియజేశామని,గడిచిన 9న్నర ఏళ్లలో 7 లక్షల కోట్ల పైన అప్పులు చేశార న్నారు. పేదలకు అభయ హస్తం పథకాలు ఒక వరంలా మారాయని అన్నారు.ప్రజా పాలన కార్య క్రమంలో ప్రజలు కుటుంబ వివరాలు ఒకే దరఖాస్తులో నమోదు చేసి అంద జేయాలని కోరారు. మహ3లక్ష్మి పథకం ద్వారా అర్హులైన మహిళలకు ప్రతి నెల రూ.2500 ఆర్థిక సహాయం, గ్యాస్ రూ.500లకు అందిస్తామని, రైతు నెల రూ.2500 ఆర్థిక సహాయం, గ్యాస్ రూ.500లకు అందిస్తామని, రైతు భరోసా పథకం ద్వారా రైతులు, కౌలు రైతులకు ఏటా ఎకరానికి రూ.15వేలు అందుతాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇల్లు లేని అర్హులైన కుటుంబాలకు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందు తుందని తెలంగాణ ఉద్యమంలో అమరులు, ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం యూనిట్ల ఉచిత విద్యుత్ అందుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం నిరంకుశ పాలనకు నాంది పలికాయని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, 50



సంవత్సరాల కాలం నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో మంది పేదవారికి న్యాయం చేసిందని ఆయన తెలిపారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఎక్కడ కూడా నిరుపేదలకు సంక్షేమ పథకాలు దరిచేరలేదని స్పష్టం చేశారు. నాడు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు, నిరుపేదలకు ప్రభుత్వ భూమిని అందించిన దాఖలాలే ఇప్పటికీ ఇంకా మన కళ్ల ముందే కనిపిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ, ఆర్పి.జయంత్‌లాల్, కొలనుపాక భద్రయ్య బెజ్జంకి పూర్ణచారి, సానిటరీ ఇన్స్పెక్టర్ గంజి వెంకట్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తులకు, అధికారులకు చల్లటి దీవెనలు అందించాలి

**-జాతరకు వచ్చే భక్తులకు నిరంతరం కరెంటు వెలుగులు**

**-అందరూ ఆరోగ్యంగా ఉండాలని దేవతలకు మొక్కులు**

**-అభద్రతా భావం లేకుండా భక్తులకు దేవతల దర్శనం కలగాలి**

**-అన్నిశాఖల అధికారులు ఏర్పాట్లపై దృష్టి పెడితే బాగుంటుంది**

*మేడారం, ప్రభాతవార్త :*

మహాజాతరకు వచ్చే లక్షలాది మంది భక్తులకు, పనులు చేసే అధికారులకు దేవతలు చల్లని దీవెనలు అందించాలని ఉన్నతాధికారులు కోరుకుంటున్నారు. ఆదివారం కాకుండా ప్రతి రోజు మేడారాన్ని సందర్శించి మొక్కులు సమర్పించు కుంటున్నారు. గద్దెల ప్రాంతం కాకుండా విడిది గృహాల్లోను భక్తులు మొక్కులు సమర్పించు కుంటున్నారు. వంట వార్పు చేసి తిరుగు ప్రయాణం చేస్తున్నారు. వైద్యఆరోగ్యశాఖ డైరెక్టర్ రవీందర్‌నాయక్ దేవతలను దర్శించుకుని మొక్కులు సమర్పించారు. జాతరకు వచ్చే భక్తుల



కోసం చేపట్టిన హెల్త్ క్యాంపులు, మొబైల్ టీంలు, కళ్యాణమండపంలో ఏర్పాటు చేసే మెగా ఆసుపత్రి, సౌకర్యాలపై ఉమ్మడి వరంగల్‌జిల్లాల, జిల్లా వైద్యశాఖ అధికారులు అలెం అప్పయ్య, పిల్లి సాంబశివరావు, శ్రీరాములు, పలు సూచనలను మెడికల్ డైరెక్టర్ దృష్టికి తెచ్చారు. అంతేకాకుండా గతంలో వలె కాకుండా ఈ సారి మెరుగైన సౌకర్యాలు ఉండాలని, వైద్యం అందుబాటులోకి తెస్తేనే భక్తులు ఆరోగ్యంగా దర్శనం చేసుకుంటారని సూచించారు.

**-మేడారానికి నిరంతరం విద్యుత్ వెలుగు**

మేడారం వచ్చే భక్తులకు ఎల్లవేళ్ళలా విద్యుత్ సేవలు సరఫరా చేస్తామని, ట్రాన్స్ కో సీఎండీ వరుణ్‌రెడ్డి అన్నారు. బుధవారం మేడారాన్ని సందర్శించారు. దేవతలను దర్శించుకున్నారు. అనంతరం ములుగు జిల్లా ట్రాన్స్‌కో అధికారి పులుసం నాగేశ్వరరావును పనులపై పురోగతిని అడిగి తెలుసు కున్నారు. ఇంకా ఏమైనా లోటు పాట్లు ఉన్నట్లయితే వాటికి కూడా అధిగమిస్తామని తెలిపారు. జిల్లా అంతట నుండి కింది స్థాయి అధికారులు, సిబ్బంది చేదోడు వాదోడుగా పనిచేస్తున్నారని తెలిపారు.

**-అభద్రత భావం లేకుండా పోలీసుల సేవలు**

దేవతల మొక్కులు సమర్పించుటకు వచ్చే లక్షలాది మంది భక్తులకు అభద్రత భావం లేకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకుంటారని సీఆర్‌పీఎఫ్ ఐజీ అన్నారు. బుధవారం మేడా రాన్ని సందర్శించి దేవతలను దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం పోలీసు అధికారులతో మాట్లాడారు. గతంలో కంటే 2024 జాతరకు పొరుగు దేశాల భక్తుల రాక పెరుగుతుందని, జాతరలో పటిష్టమైన పోలీ సులు భద్రత వలయంగా ఏర్పాటు చేయా లని అన్నారు. ఆయన వెంట ములుగు జిల్లా అధికారులు, పస్ర సీఐ శంకర్, తాడ్వాయి ఓంకార్ యాదవ్, సీఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నారు.



## ప్రతిష్టాత్మకంగా ఐదు గ్యారెంటిల అమలు

**-ఆనందంలో రాష్ట్ర ప్రజలు**

**-మానుకోట ఎమ్మెల్యే మురళినాయక్**

*మహబూబాబాద్ రూరల్,జనవరి4,ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఐదు గ్యారెంటిలను వందరోజుల్లో అమలు చేస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. గురువారం మండలంలోని రెడ్యాల గ్రామంలో స్థానిక సర్పంచ్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ నాడు రాష్ట్ర ప్రజలను బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. అంతేగాకుండా ఉద్యమకారుల పట్ల ఏనాడు పట్టించుకొని దోరణితో వ్యవహరించిన బిఆర్ఎస్‌కు రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పార న్నారు. యువత చదువును వదిలి ఉద్యమంలో పాల్గొని రాష్ట్ర సాధనకై నిరంతరం కృషిచేశారని అన్నారు. వారందరికి కాంగ్రెస్ ప్రభుత్వంలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు నర్సింగ శ్రీనివాస్, మంగిలాల్ పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలి

**-ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

*మరిపెడ,జనవరి4,ప్రభాతవార్త*



వైద్యులు రోగులకు అందుబాటులో ఉండిసేవ చేసి నప్పుడే వారి మన్ననలను పొందవచ్చని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలో దామెర్ల ప్రశాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీదుర్గా ఫిజియో థెరపీ పెయిన్‌రిలీఫ్ సెంటర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు ఫీజులు అందుబాటులో ఉండేవిధగా నిర్ణయించాలన్నారు. మన్సిపాలిటి కేంద్రంలో ఫిజియోథెరఫి పెయిన్ రిలీఫ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. మరిపెడ మండలంలోని మారుమూల ప్రాంతాల ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు వి.యుగందర్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తాజుద్దిన్, ఎస్.కె శాన్వాజ్‌పాషా, జాటోతు సురేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యం

*మంత్రి కొండా సురేఖ*

**ప్రభాతవార్త, వరంగల్ :** ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. జిల్లాలోని సంగెం మండలం మొద్రాయి ప్రాంత్రానికి చెందిన జి. సుమలత కొతం కాలంగా క్యాన్సర్‌తో బాధపడుతుంది. రూ.లక్షలో వైద్యం చేసుకోలేక పేదరికంతో బాధపడుతున్న ఆ కుటుంబం మంత్రి సురేఖను ఇటీవల కలిశారు. వెంటనే మంత్రి సురేఖ వెంటను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లింది. దీంతో సీఎం సహాయ నిధి నుంచి రూ.2.50లక్షల మంజూరు చేయించి సంబందిత పత్రాలను గురువారం ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల వైద్యానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. ప్రజా వైద్య సమస్యల దృష్ట్యా ఆరోగ్య శ్రీ పథకం రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంచామని తెలిపారు.



# అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలి

**అధికారుల మధ్య సమన్వయం తప్పని సరి**
**సమన్వయంతో ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కారం**
**జిడబ్ల్యుఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా**
**పోలీసు, రెవెన్యూ, విద్యుత్, టౌన్‌ప్లానింగ్, శానిటేషన్, హెల్త్ విభాగాల ఉన్నతాధికారులతో సమావేశం**

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొ రేషన్‌కు సంబంధించిన వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. గురు వారం కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) కార్యా లయంలో టౌన్ ప్లానింగ్, పోలీసు, రెవెన్యూ, విద్యుత్, శానిటేషన్, హెల్త్ విభాగాల అధి కారులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమా వేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా



కమిషనర్ మాట్లాడుతూ జిడబ్ల్యుఎంసికి సంబం ధించిన సమస్యలు, అలాగే ప్రజల నుంచి స్వీకరించే ఫిర్యాదులను పరిష్కరించడంలో అధి కారులు పూర్తిగా విఫలమవుతున్నారని కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. ఇందుకు గాను వివిధ శాఖల మధ్య సమన్వయం ఎంతో అవసరమని ఆయా విభాగాల అధికారులు కూడా వారి సిబ్బందికి సహకరిస్తూ సమస్యలపై ఎప్పటికపుడు వారికి తగు సూచనలు అందించాలని బల్దియా వ్యాప్తంగా అనధికార నిర్మాణాలు జరగకుండా రహ దారులను ఆక్రమించి ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగ కుండా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యం గా విస్తరణ క్రమంలో టిడిఆర్ పెండింగ్‌లో ఉండకుండా చూడాలని సూ చించారు. విద్యుత్ సరఫరాలో అవాంతరాలను నిరోధించ డానికి ఎన్‌పిడిసిఎల్ వారి సహకారంతో ఈ సమాచారం బల్దియాకు అంద జేయడం వల్ల ప్రజా సమస్యల పరిష్కారం సులభ తరం అవు తుందని, వీధి వ్యాపా రులు ట్రాఫిక్ పరంగా ఎదుర్కొనే సమస్య లకు మెప్మా వారి సహకారంతో త్వరితంగా పరిష్క రించ వచ్చని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషన్ డైరెక్టర్ వెంకన్న, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, డిపిసి ప్రకాశ్ రెడ్డి, ఏసిపిలు ఖలీల్, శ్రీనివాసరెడ్డి, ఈఈ సంజయ్ కుమార్, పోలీసు అధికారులు ట్రాఫిక్ ఏసిపి భోజరాజు, సిఐ పి.వెంకన్న పాల్గొన్నారు.

# సెయింట్‌పాల్స్‌లోని ప్రజాపాలన కేంద్రం తనిఖీచేసిన కలెక్టర్

**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

జనగామ టౌన్, జనవరి 4 ప్రభాతవార్త :

ప్రతీకేంద్రంలో దరఖాస్తుఫారాలు ఎలా నింపాలో తెలియని వారికి పూర్తి వివరాలు అందించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సిబ్బందికి సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ఆరుగ్యారంటీ కార్యక్రమం గురువారం పథకాల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్‌తో కలిసి జనగామ జిల్లాకేంద్రంలోని నెహ్రూ పార్కు సెంటర్‌లో ఉన్న సెయింట్‌పాల్స్ హైస్కూ ల్‌లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దరఖాస్తు కేంద్రాన్ని తనిఖీ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రాలలో దరఖాస్తుల స్వీక రిస్తున్న ప్రక్రియను స్వయంగా పరిశీ లించి దర ఖాస్తులను ఎలా నింపు తున్నారు అనే వివరాలు తెలుసు కున్నారు. దరఖాస్తు దారులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా స్వీకరించాలని, ప్రతీ కేంద్రంలో హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేసినట్లు ప్రజలు ఎలాంటి సందేహాలు దరఖాస్తుల పూరింపు తదితర సందేహాలు తెలుసు కోవచ్చు నన్నారు. ప్రతీ కేంద్రంలో ప్రజలందరికి కావాల్సి నన్ని దరఖాస్తు ఫారాలు సిద్ధంగా అందుబాటులో ఉన్నాయన్నారు. కేంద్రానికి వచ్చిన ప్రతీ ఒక్కరి వద్ద నుంచి చివరి దరఖాస్తు తీసుకునే వరకు



సిబ్బంది అందుబాటులో ఉండి దరఖాస్తుఫారాలు ఎలా నింపాలో తెలియని వారికి పూర్తి వివరాలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ప్రజాపాలన ప్రత్యేక అధికారులు స్థానిక ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన గ్రామసభలో కానరాని ప్రోటోకాల్

**వేదికపై ఆసీనులైన అధికార పార్టీ నాయకులు**
**పట్టించుకొని ప్రభుత్వ అధికారులు**

ఐనవోలు,జనవరి04,ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత ్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన గ్రామ సభలో ప్రోటో కాల్ మచ్చుకైనా కనిపించడం లేదు.అధికార పార్టీ నాయకులు అధికారిక కార ్యక్రమాల్లో అంతా తామై నడిపిస్తుండడంతో అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు.గురువారం కక్కిరాలపల్లి గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభలో అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు హాజరయ్యారు.ప్రభుత్వ అధికారిక కార ్యక్రమంలో స్వయంగా తహశీల్దా ్ర్ విక్రమ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభ




వేదికపై ఎలాంటి ప్రభుత ్వ పదవి లేని అధికార పార్టీ నాయకులు ఆసీనులుకావడం పట్ల పలువురు విమర్శిస్తున్నారు.అధికారిక కార ్యక్రమాల్లో పార్టీ నాయకులు ఆసీనులు అయినప్పటికీ అధికారులు చూసి చూడనట్టు వ ్యహరించడంపై పలు విమర్శలకు తావిస్తోంది.ఇప్పటికైనా అధికారిక కార్యక్రమాల్లో అధికారులు ప్రోటోకాల్ నిబంధనలు పాటించే విధంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటరుగా నమోదు చేసుకోవాలి

**-కలెక్టర్ సిక్తాపట్నాయక్**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

ఉమ్మడి వరంగల్, నల్లగొండ ఖమ్మం జిల్లాల పరిధిలోని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కోసం హనుమకొండ జిల్లాలోని గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్నవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గ్యాడ్యుయేట్ ఓటర్లు నమోదు గురించి కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ ఖమ్మం, నల్లగొండ శాసన మండలి స్థానానికి నూతనంగా ఓటు హక్కును కల్పించేందుకు గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కోసం ఎన్నిక కమీషన్ ఆదేశాలు జారి చేసిందని తెలిపారు. నాటి మూడు సంవత్సరాల ముందు డిగ్రీ డిప్లోమా, తత్సమాన విద్యార్హతను కలిగివున్న గ్రాడ్యుయేట్లు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు చెందిన గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న వారు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఏ మండలానికి చెందిన గ్రాడ్యుయేట్లు ఆయా మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో సమగ్ర వివరాలతో పాటు జత చేయాల్సిన జిరాక్స్ పత్రాలతో ఓటరు నమోదు దరఖాస్తు పత్రాన్ని నాయబ్ తహసీల్దార్‌కు అందజేయాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, కాంగ్రెస్ పార్టీ నుండి ఈవి. శ్రీనివాసరావు, బిజెపి నుండి రావు అమరేందర్‌రెడ్డి, బిఎస్పీ నుండి ఎం.మణి, సిపిఎం నుండి గొడుగు వెంకట్, ఎఐఎంఐఎం నుండి సయ్యద్‌ఫైజుల్లా, టిడిపి నుండి శ్యామ్‌సుందర్, వెఎస్ఆర్సీపి నుండి రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.






## ఇంటిలిజెన్స్ చీఫ్‌కు శుభాకాంక్షలు తెలిపిన బాబన్న

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్



ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఇంటి లిజెన్స్ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన శివధర్ రెడ్డిని వరంగల్ కమిష నర్‌రేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న తోట బాబన్న హైదారా బాద్‌లోని ఇంటి లిజెన్స్ ప్రధాన కార్యాలయంలో ఆయ నను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాబన్న మాట్లాడుతూ గురు సమానులైన శివధర్ రెడ్డిని ఇలా కలుసుకోవడం చాలా సంతోషకరంగా ఉందని, ఆయనపై ఉన్న గురుభక్తితో ఉద్యోగ విషయంతో పాటు తన వ్యక్తిగత విషయాలను చీఫ్ శివధర్ రెడ్డి దృష్టికి తీసుకు పోగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని బాబన్న తెలిపారు. ఉద్యోగ రీత్యా మంచి చెడులకు ఆదుకునే శివధర్ రెడ్డి లాంటి చీఫ్ ఆఫీసర్ అండగా ఉండడం మాలాంటి చిన్నపాటి ఉద్యోగులకు ఎంతో ధైర్యమన్నారు. ఈ నూతన సంవత్సరం సందర్భంగా కిందిస్థాయి ఉద్యోగుల తరుపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లాలో పెండింగ్ భూసేకరణకు చర్యలు చేపట్టాలి

**పెండింగ్ భూసేకరణకు జిల్లా కలెక్టర్ ఆదేశం**

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్



జిల్లాలో పెండింగ్ భూసేకరణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పెండింగ్ భూసేకరణ కేజ్ సంబంధిత వరంగల్ ఆర్డీఓ వాసుచంద్ర, నర్సంపేట ఆర్డీఓ కృష్ణవేణి సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ నేషనల్ హైవే ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణపై సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సేకరణపై జిల్లా అధికార యంత్రాంగం దృష్టి సారించి వేగవంతం చేయాలన్నారు. ముఖ్యంగా భూసేకరణ పూర్తి చేయడానికి ప్రభుత్వం మంజూరు చేసిన జీఓ నిబంధనల ఆధారంగా మూడు అంశాలను పరిగణనలోకి తీసుకుని భూమిని కోల్పోతున్న రైతుల నుంచి అభ్యంతరాలను పరిశీలించి చేసే విధంగా సర్వే వేగవంతం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొండా దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన అమీర్

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

హైదరా బాద్‌లోని తెలంగాణ రాష్ట్ర పర్యావరణ, అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు దంపతులను వరంగల్ తూర్పు కాంగ్రెస్ నాయకులు ఎండి.అమీర్ చోటు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. పూలమొక్కలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభలకు ఆహ్వానం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

పాలకుర్తి అంతర్జాతీయ తెలుగు మహాసభలకు పోతన సాహిత్య కళావేదిక ప్రతినిధులు ఈనెల 5, 6,7తేదీలలో పవిత్ర గోదావరి నదీతీరాన రాజమహేంద్రవరంలో ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో తలపెట్టిన రెండవ అంతర్జాతీయ తెలుగు మాసభల్లో పాల్గొనాలని పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షులు మాన్యపు భుజేందర్, కార్యదర్శి దేవసాని ఉపేందర్, బమ్మెర




వాసులకు సారస్వత్ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.వివి. సత్యనారాయణరాజు, గజల్ శ్రీనివాసులు గురువారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఇరువురు కవిత గానం చేసేందుకు అవకాశం వచ్చిందన్నారు. మాన్యపు భుజేందర్ బమ్మెర పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షుడిగా, దేవసాని ఉపేందర్ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. రాజమహేంద్రవరంకు గురువారం బయలుదేరుతున్నట్లు తెలియచేశారు.

## జనగామ వార్త



## అక్రమ మట్టి తరలింపులో జరిమానా

తరిగొప్పుల, జనవరి 4 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని అబ్దుల్‌నాగారం గ్రామశివారులో ఏవిధమైన ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ మట్టి తరలిస్తున్న జేసీబీ, ట్రాక్టర్ల వ్యక్తులపై జరిమానా విధించినట్లు ఎమ్మార్వో కిష్టయ్య గురువారం తెలిపారు. జేసీబీ డ్రైవర్ బానోతు అనిల్, యజమాని మూల నరేష్‌పై 25వేల జరిమానా, మట్టితరలించే ఐదు ట్రాక్టర్ డ్రైవర్లపై రూ.2వేలు జరిమానా విధించినట్లు ఎమ్మార్వో తెలియచేశారు.

## 17వ వార్డులో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

జనగామ టౌన్, జనవరి 4 ప్రభాతవార్త :



జనగామ పట్టణంలోని 17వ వార్డులో స్థానిక కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణను ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రభుత్వ అధికారులు మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్యతో కలిసి ప్రజలనుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సతీష్, వార్డు కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు యండి.కమాలుద్దీన్, కందుల రాజు, కూరపాటి రాజ్‌చంద్ర, కేమిడి కృష్ణ, సులేగం రాఘవేంద్ర, పూజారి రమేష్, బూరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ బాలబాలికల కబడ్డీ జట్ల ఎంపికలు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లాస్థాయి జూనియర్ బాలబాలికల కబడ్డీ ఎంపీకలు గురువారం రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామంలోని సెంట్‌పీటర్స్ ఫౌండేషన్ హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కబడ్డీ క్రీడా సెలక్షన్‌కు జనగామ జిల్లాలోని 12మండలాలకు సంబంధించిన సుమారు 300మంది క్రీడాకారులు ఎంపికలో పాల్గొన్నారు. 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ధర్మకంచ జిల్లా పరిషత్ స్కూల్‌లో కోచింగ్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి జట్టు 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జనగామ జిల్లా తరుపున ప్రాతినిథ్యం వహిస్తారని, ఈ కార్యక్రమానికి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వై.కుమార్‌గౌడ్, అధ్యక్షులు పోగుల సారంగపాణి, ప్రధాన కార్యదర్శి తోటకూరి గట్టయ్య, కోశాధికారి ఎదునూరి ఉప్పలయ్య, స్కూల్ గేమ్ సెక్రటరీ పి.నరేందర్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, పాఠశాల కరస్పాండెంట్ ఉపేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఆపరంజని, వ్యాయామ ఉపాధ్యాయులు సుధాకర రాజు, సురేందర్ పాల్గొని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియచేశారు.



## ఈనెల 6,7న జరిగే కబడ్డీ పోటీలను జయప్రదం చేయండి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేస్తున్న పాలకుర్తి నియోజకవర్గం స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని సేవాలాల్ సేన పాలకుర్తి మండల అధ్యక్షుడు ప్రవీణ్ తెలిపారు. పాలకుర్తిలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 6,7న వావిలాల గ్రామం నారబోయిన గూడెంలో రెండురోజుల పాటు మధ్యాహ్న భోజన వసతితో కూడిన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో పాలకుర్తి నియోజకవర్గం స్థాయి విద్యార్థులు(బాలురు), యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడాకారులు క్రీడాభిమానులు ఈ రెండురోజుల పాటు జరిగే పోటీలో అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోటీలలో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతిగా రూ.8,016, రెండవ బహుమతిగా రూ.6,016, మూడవ బహుమతిగా రూ.4,016, నాల్గవ బహుమతిగా రూ.2,016 దాతల సహకారంతో అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో క్రీడా పోటీల నిర్వాహకులు మూడావత్ గణేష్, మాలోతు సురేష్‌బాబు, దిలీప్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## పథకాల అమలుకు కృషి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలు అర్హులందరికి అందించేందుకు అధికారులు కృషిచేస్తున్నారని రఘునాథపల్లి తహసీల్దార్ యుగేంధర్ అన్నారు. మండలంలోని ఎల్లారెడ్డి గూడెం, కుసుంబాయితండా, లక్ష్మీతండా, పొట్టిగుబ్బడితండా, మల్లంపల్లి గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారందరికి అందించేందుకు ప్రభుత్వ సహకారంతో పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హాషీం, ఎంపీవో వెంకటేశ్వర్లు, మడికంటి మధు, పయ్యావుల లావణ్య, శాగ నాగరాజు, రమేష్‌నాయక్, గుగులోతు రేణుక, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షా కేంద్రాల పరిశీలన

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 4 ప్రభాతవార్త :

కేయూ పరిధిలో జరుగుతున్న డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను జనగామలోని ఏకశిల డిగ్రీ కళాశాల, ఆర్‌ఆర్‌ఎం డిగ్రీ కళాశాల, రాజరాజేశ్వరి డిగ్రీ కళాశాలలో పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య తనిఖీలు చేశారు. అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ ఎం.తిరుమలదేవి, వరంగల్‌లోని ఎల్‌బీ.కాలేజీ, ఏఎస్‌ఎం కాలేజీలలో తనిఖీలు చేశారు. ఏఎస్‌ఎం కాలేజీలో ముగ్గురిని మాల్‌ప్రాక్టీసు కింద బుక్‌చేసినట్లు వారు తెలిపారు.

## కొమ్మూరిని విమర్శించే స్థాయి మల్లారెడ్డికి లేదు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని విమర్శించే స్థాయి సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డికి లేదని, కొమ్మూరిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని బచ్చన్నపేట కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ అన్నారు. గురువారం బచ్చన్నపేటలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చేర్యాల పెద్దచెరువు మత్తడి స్థలాన్ని అప్పటి ఎమ్మెల్యే కబ్జాచేసిన భూమిని చేర్యాల ప్రజలకు తిరిగి దక్కాలని పోరాటం చేసిన వ్యక్తి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. విద్యార్థులు చదువులకోసం తన సొంత భూములను హాస్టళ్లకు ఉచితంగా అందించిన వ్యక్తి కొమ్మూరి అని, తన సొంత డబ్బులతో ప్రాజెక్టు నిర్మాణానికి బీడు భూములకు సస్యశ్యామలమయ్యే విధంగా పోరాటం చేసి ప్రాజెక్టులు తీసుకొచ్చిన వ్యక్తి అని అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ అవినీతి పాలన ఎదుర్కొని పోరాటం చేయలేని మీరు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కావాలనే కొమ్మూరిపై ఆరోపణలు చేస్తున్నారని, ఇలాంటి ఆరోపణలు మరోసారి చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## పేదవాడి సొంత ఇంటికలను నెరవేర్చాలి

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 4 ప్రభాతవార్త :

ఆరు గ్యారంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల గ్యారంటీ ద్వారా పేదవాడి సొంత ఇంటి కలను నిజం చేయాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం ఏర్పడి పదేళ్లకాలంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లను కట్టించి పేదలకు అందించడంలో విఫలమైందని, గత నాలుగు బడ్జెట్‌లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్ల పథకానికి యాభైవేల కోట్లరూపాయలు కేటాయించి ఖర్చు చేయలేదని, 2023-24బడ్జెట్‌లో 12వేల కోట్ల రూపాయలు కేటాయించినా ఒక్కరూపాయి కూడా డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి ఖర్చు చేయలేదన్నారు. మీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల గ్యారంటీ పథకాన్ని ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని, ప్రతీ సంవత్సరం ప్రతీ నియోజకవర్గంలో ఐదువేల ఇండ్లు కట్టించే ప్రణాళికలు రూపొందించి సొంత ఇంటిస్థలం ఉన్న వారికి ఇళ్లనిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. అలాగే స్థలం లేని వారికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కేంద్ర ప్రభుత్వ పథకాన్ని అనుసంధానం చేస్తూ ప్రభుత్వమే పూర్తిగా ఇండ్లు కట్టించాలన్నారు. కార్యక్రమంలో ప్రజావేదిక నాయకులు రమేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# బడుగులకు రాజ్యాధికారమే మహాజన సోషలిస్టు పార్టీ లక్ష్యం

**నర్సంపేట, జనవరి 4, ప్రభాతవార్త**

బడుగుల రాజ్యాధికారమే మహాజన సోషలిస్ట్ పార్టీ లక్ష్యమని దళితరత్న కల్లెపెల్లి ప్రణయ్‌దీప్ అన్నారు. గురువారం అంబేద్కర్ సెంటర్లో మహాజన సోషలిస్టు పార్టీ ఎంఎస్‌పీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా తడుగుల విజయ్‌మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ నర్సంపేట నియోజకవర్గం కోఇంచార్జి ముఖ్య అతితులుగా దళితరత్న కల్లెపెల్లి ప్రణయ్ దీప్ మహాజన సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగు నేల మీద ఎంఎస్‌పీ మహాజన సోషలిస్టు పార్టీ, సామాజిక న్యాయం. ఆర్థిక న్యాయం, రాజకీయ న్యాయం, వికలాంగుల సమాజానికి, మహిళా సమాజానాకి, బడుగు బలహీన వర్గాల సమాజంకి అగ్రకుల నిరుపేదల సమాజం కోసం, వారి సంపూర్ణ న్యాయం కోసమే మహాజన సోషలిస్టు పార్టీ ఏర్పాటు, దండోరా దళపతి ఎస్‌పీ, ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హక్కులతో పాటు మానవ హక్కుల కోసం కృషి చేసిన గొప్ప మహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు బాబు రాజుయాదవ్, ఎంఎస్‌ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు చింతం సిద్దూమాదిగ, దామెర సుధాకర్, సాయికుమార్, గౌరబోయిన కత్తి రాములు, రాజు, జిడ్డి



సరోజన, మాలోతు సరోజన, స్వప్న, నవీన్, సృజన్, వినయ్, వివేక్, సుహాసిని కవిత, స్వరూప, లావణ్య, విజయ, సంకీర్తన తదితరులు పాల్గొన్నారు.




# పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు

**చెన్నారావుపేట, జనవరి 4, ప్రభాతవార్త**

ఎలాంటి విభేదాలకు తావులేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని లింగాపురం గ్రామంలో గురువారం జరిగిన ప్రజాపాలన ఆరు గ్యారంటీల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన ఎంతో విజయవంతంగా సాగుతుందన్నారు. గతంలో ఇల్లు మంజూరి అయి, నిర్మాణాలు చేపట్టిన వారందరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుందన్నారు. ఇవేకాకుండా సంక్షేమాభివృద్ధి పథకాలన్ని పార్టీలకు అతీతంగా అమలు చేస్తామని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దరఖాస్తుల ప్రక్రియను



అధికార యంత్రాంగం సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఏ ఒక్కరు తప్పిపోకుండా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తప్పెట రమేష్, మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలక్రిష్ణ, తహసీల్దార్ ఫణికుమార్, ఎంపిడివో శ్రీధర్‌రాజు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మంజుల, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన ప్రజాప్రతినిధులు



**నర్సంపేట, జనవరి 4, ప్రభాతవార్త**

పని తీరును బట్టి పని చేసే చోట గుర్తింపు లభిస్తుందని జడ్పిటిసి సభ్యురాలు కోమాండ్ల జయగోపాల్ రెడ్డి అన్నారు. నర్సంపేట మండలంలోని కమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పని చేసిన ఉపాధ్యాయులు జి.శ్రీనివాస్, గణిత ఉపాధ్యాయుడు ఎ.మనోహర్‌లు ఇటీవల బదిలీ కాగా గురువారం వారిని జడ్పిటిసి సభ్యురాలు జయగోపాల్ రెడ్డి, సర్పంచ్ వలుగుబెల్లి రంగారెడ్డి, ఎంపిటిసి సభ్యురాలు వలుగుబెల్లి విజయప్రతాప్ రెడ్డి, ఉప సర్పంచ్ మిట్టగడపల తిరుపతి, పాఠశాల చైర్మన్ గడ్డం చెన్నయ్య, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం చేశారు. జడ్పిటిసి జయగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పని చేసి గ్రామస్తులు, విద్యార్థుల, ఉపాధ్యాయుల పొగడ్తలే బదిలీ పై వెళ్లుతున్న ఉపాధ్యాయుల పని తీరుకు నిదర్శనమన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో హెచ్‌ఎం భిక్షపతి, పీఎస్ హెచ్ ఎం.సర్దార్, దాసరిపల్లి పీఎస్ హెచ్ ఎం.శోభన్ బాబు, ఉపాధ్యాయులు సారంగపాణి, దార గణేష్, వెంకన్న, మురళీధర్, జ్యోతి, వాణి, జగన్, మోహన్, రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందజేస్తాం

**-ఇందిరమ్మ పాలన అందజేస్తాం**

**దుగ్గొండి, జనవరి 4, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అర్హులైన వారందరికి అందేవిధంగా చేస్తామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో గురువారం అభయహస్తం ఆరు గ్యారంటీ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి ఆరు గ్యారంటీ పథకాలు అందేలా చేస్తామన్నారు. గ్రామంలో ప్రజలు అధైర్యపడకుండా ఉండాలన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తామన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని భలోపేతం చేసేవిధంగా నిరంతరం పాటుపడాలన్నారు. పార్టీ కోసం పనిచేసినా ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హింగోలి రాజేశ్వర్‌రావు, ఎంపిటిసి కొల్లూరి విజయ మోహన్‌రావు, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఉపసర్పంచ్ జైపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న కళాకారుల ఆటపాటలు



**చెన్నారావుపేట, జనవరి 4, ప్రభాతవార్త**

తెలంగాణ సాంస్కృతిక కళాకారులు చేపట్టిన ఆటపాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మండలంలోని లింగాపురం గ్రామంలో గురువారం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బృందం సారథి నెల్లుట్ల సుమన్ ఆధ్వర్యంలో కళాకారులు ఆటపాటలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలతో పాటు వివిధ సామాజిక, స్పృహను కలిగించే పాటలను గ్రామస్తులు ఆసక్తిగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు తాళ్లసునిల్, పడిదెం రాజేందర్, గాదెపాక బాబు, బరిగెల రవీందర్, యోచన తదితరులు పాల్గొన్నారు.

## అనాథ విద్యార్థుల కోసం అన్ని గురుకుల కళాశాలలో

# విద్య అవకాశం కల్పించిన మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు

**-ఏబిఎస్‌ఎఫ్ జిల్లా కమిటీ**

**నర్సంపేట, జనవరి 4, ప్రభాతవార్త**

ఏబిఎస్‌ఎఫ్ జిల్లా కమిటీ పక్షాన అనాథ విద్యార్థులకుఅన్ని గురుకుల కళాశాలలో విద్య అవకాశం కల్పించాలని గత సంవత్సరం అక్టోబర్ 10న ఏబిఎస్‌ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే రీజినల్ కో ఆర్డినేటర్(ఆర్‌సిఓ) రామ్ రెడ్డి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి మరియు బిసి సంక్షేమ ప్రిన్సిపల్



సెక్రెటరీ బుర్ర వెంకటేశం ఐఏఎస్ దృష్టికి తీసుకువెళ్లగా బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి దానసరి సీతక్క, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అనాథ విద్యార్థుల కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని గురుకుల కళాశాలలో విద్య అవకాశం కల్పించాలని ఆదేశాలు జారీ చేసినందుకు ఏబిఎస్‌ఎఫ్ జిల్లా కమిటీ పక్షాన మంత్రి సీతక్కకి జిల్లా అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనాథ విద్యార్థులు గోపి, కృష్ణమోహన్, ప్రవళిక, భారత్, కావ్య, రచన, వంశీ, తేజశ్రీ, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం పంపిణి

**చెన్నారావుపేట, జనవరి 4, ప్రభాతవార్త**



మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో బాదిత కుటుంబానికి బిఆర్‌ఎస్ నాయకులు గురువారం బియ్యం పంపిణి చేశారు. గ్రామానికి చెందిన పులుచేరు పోచమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు బిఆర్‌ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించారు. తమవంతుగా 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు దోని రామచంద్రు, కోడె రమేష్, దిడ్డి రాజు, బాదావత్ క్రిష్ణ, ఇస్లావత్ రామచంద్రు, బాదావత్ నరేష్ తదితరులు ఉన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే



**నర్సంపేట, జనవరి 4, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, వ్యాపార వేత్త దేవునూరి అంజయ్య తల్లి దేవునూరి సోమలక్ష్మి ఇటీవల మృతిచెందగా వారి మృతిపట్ల మాజీ ఎమ్మెల్యే పెద్దిసుదర్శన రెడ్డి సంతాపాన్ని వ్యక్తం చేశారు. చిత్రపటం ముందు నివాళ్లర్పించి అనంతరం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శలో పట్టణ పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ బాధ్యులు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# భూపాలపల్లిని అభివృద్ధి చేయటమే లక్ష్యం

**పేద ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి**

**ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు**




*భూపాలపల్లి, జనవరి04, ప్రభాతవార్త*

భూపాలపల్లి నియోజక వర్గంను అన్ని విధాల అభివృద్ధి చేయటమే లక్ష్యమని, పేదలందరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని వేషాలపల్లి, జంగేడు, కాశీంపల్లిలో గురువారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంకు ఎంఎల్ఏ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల నుండి గ్యారంటీ పథకం ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రేస్ ప్రభుత్వం వాటిని నెరవేర్చటం కోసం ముందుకు సాగుతుందన్నారు. ఆరు గ్యారంటీల పథకంలో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచటం జరిగిందన్నారు. అదే విధంగా మిగతా పథకాలను అమలు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమంను తీసుకువచ్చిందని, ఈ మేరకు అధికారులు ప్రజల వద్దకు వెళ్లి గ్రామ గ్రామాన ఆరు గ్యారంటీల పథకం ధరఖాస్తులను స్వీకరించటం జరుగుతుందన్నారు. ఈ పథకాలతో పేదలందరికి తగు న్యాయం జరుగుతుందని, రానున్న రోజులలో వికలాంగులకు 6 వేలు, మహిళలకు 2500 పింఛన్, రైతుబంధు 15వేలు అందించటం జరుగుతుందని వెల్లడించారు. ధరణిని రద్దు చేసి భూమాత అందుబాటులోకి తీసుకువచ్చి అర్హత కలిగిన రైతులకు పట్టాలు ఇవ్వటంతో పాటు రైతుబంధు, భీమా సదూపాయం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ అనిల్‌కుమార్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, వర్కింగ్ ప్రసిడెంట్ పిప్పాల రాజేందర్, నాయకులు కురిమిల్ల శ్రీనివాస్, బాలాజి, బాలరాజు, సోమయ్య, కడారి మాలతి, బడితెల వెంకటస్వామి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని కాంగ్రేస్ నేతల పరామర్శ

*పెద్దవంగర, జనవరి4, ప్రభాతవార్త*



మండలకేంద్రంలో మచ్చసోమయ్య, అవుతాపురం గ్రామంలో బెల్లంకొండ లచ్చుమ్మలు గురువారం అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు మండలపార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ బౌతికకాయాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించి ఆర్ధికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగు మురళిగౌడ్, మండల సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, మైనార్టీసెల్ అధ్యక్షుడు ఎండి జాను, కొమరమల్లు, లక్ష్మణ్, బోమ్మెరబోయిన రవి, రాములు, గోపాల్, వీరేష్, యాకుబ్, సత్తయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కూర్సా అధ్యక్షుడిగా పోరెడ్డి రాజేందర్‌రెడ్డి

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 4 ప్రభాతవార్త :*



కేయూ రీసెర్చ్ స్కాలర్స్ అసోసియేషన్(కుర్సా) నూతన కమిటీని కుర్స వ్యవస్థాపక అధ్యక్షులు, మైక్రో బయాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.నరసింహారావు ప్రకటించారు. నూతన అధ్యక్షునిగా భౌతికశాస్త్రం రీసెర్చ్ కాలర్ పోరెడ్డి రాజేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా హుస్సేన్ నాయక్, ఉపాధ్యక్షులుగా రెబెనా, శ్రీకాంత్, రూప్‌సింగ్, జాయింట్ సెక్రటరీగా హారిక, రాజ్‌కుమార్, రాజేందర్, అధికార ప్రతినిదిగా జానకి రాములుతోపాటు చంద్రమోహన్, సతీష్‌కుమార్, శరత్‌కుమార్ పాలకమండలి సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. ఈ నూతన కమిటీ రెండుసంవత్సరాల పాటు కేయూలోని పరిశోధక విద్యార్థులకు అండదండగా ఉంటూ వారి సమస్యల సాధనకై కృషిచేస్తుందని నరసింహారావు వివరించారు. తన నియామకానికి సహకరించినందుకు డాక్టర్ మోహన్‌రెడ్డి, డాక్టర్ చంద్రరావు, డాక్టర్ ప్రేమ్‌కుమార్, డాక్టర్ రవీందర్‌లకు రాజేందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## కబడ్డీ క్రీడలను ప్రారంభించిన ఎంఎల్ఏ

*భూపాలపల్లి, జనవరి04, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలో గురువారం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏను క్రీడాకారులు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షుడు ఇస్లావత్ దేవన్, వర్కింగ్ ప్రసిడెంట్ పిప్పాల రాజేందర్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 36మంది డిబార్

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 4 ప్రభాతవార్త :*

కాకతీ య యూనివర్శిటీ పరిధిలో జరుగుతున్న డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 36మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో ఆదిలాబాద్ జిల్లాలో 16మంది, వరంగల్ జిల్లాలో 14మంది, ఖమ్మం జిల్లాలో ఆరుగురు డిబార్ అయినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ ఎం.తిరుమల దేవి తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన అప్పం కిషన్

*భూపాలపల్లి, జనవరి04, ప్రభాతవార్త*



వైఎస్సార్ తెలంగాణ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షుడు అప్పం కిషన్ ఆ పార్టీ రాష్ట్ర అద్యక్షుడు వైఎస్ షర్మిలతో కలసి ఏఐసిసి కార్యాలయంలో గురువారం కాంగ్రేస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ అద్యక్షుడు మల్లిఖార్జునఖర్గే వైఎస్ షర్మిలకు కండువా కప్పి ఆహ్వానించగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షుడు అప్పం కిషన్‌ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్ ఇంచార్జీ దీపాదాస్ మున్షి కాంగ్రేస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అప్పం కిషన్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ ప్రధాని చేయటం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గారి లక్ష్యమని అని ఈ రోజు కాంగ్రేస్ పార్టీలో చేరటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థి దశలో ఉన్నప్పుడు ఎన్ఎస్‌యుఐలో పనిచేయటం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు ఆశీస్సులతో కాంగ్రేస్ పార్టీలో ఏ భాద్యత ఇచ్చినా శక్తివంచన లేకుండా నిజాయితిగా నిబద్దతతో పనిచేస్తామని వెల్లడించారు. అనంతరం డిల్లీలో ఉన్న కాంగ్రేస్ పార్టీ ప్రముఖులను కలసి వారి ఆశీర్వాదం తీసుకోవటం జరిగిందని అప్పం కిషన్ తెలిపారు.

## భీమదేవరపల్లి గౌడ్‌కు తీవ్ర గాయాలు

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*

భీమదేవరపల్లి గౌడ కార్మికుడికి ప్రమాదవశాత్తు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం భీమదేవరపల్లి వాస్తవ్యుడైన మాచర్ల వెంకటస్వామి కులవృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కి దిగుతుండగా తాడు తెగి జారి పడడంతో కాలు విరిగి తీవ్ర గాయాలు కాగా అత్యవసరంగా హాస్పిటల్ తరలించడం జరిగిందని కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

## టీఎన్‌జీవోస్ మెంబర్షిప్ పెంచాలి

**-ఆకుల రాజేందర్**

*ప్రభాతవార్త- సుబేదారి:*

టీఎన్‌జీవోస్ స్కూల్ ఎడ్యుకేషన్ ఫోరమ్ కార్యవర్గ సమావేశం ఫోరమ్ అధ్యక్షులు కలకోట్ల భారత్ అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథులుగా జిల్లా అద్యక్షులు ఆకుల రాజేందర్, కార్యదర్శి బైరి సోమయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా స్కూల్ ఎడ్యూకేషన్ డిపార్టుమెంట్లో నూతనంగా ఉద్యోగ విదుల్లో చేరారు. సభ్యులకు టీఎస్‌జీవోస్ యూనియన్ మెంబర్‌సిప్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం కృషి చేస్తున్న ఏకైక సంఘం టీఎన్‌జీవోస్ యూనియన్ మాత్రమేనని అన్నారు. సంఘంలో మెంబర్షిప్ తీసుకున్న ప్రతి ఉద్యోగి క్రమశిక్షణ గల సభ్యులుగా ఉండాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో వారి మార్గదర్శ కత్వంలో రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమ పథకాల అమలులో కీలకంగా పనిచేస్తామని, నూతన ప్రభుత్వంలో మన సమస్యలన్నీ త్వరలో పరిష్కారం అవుతాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు, గోపాల కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘం నాయకులు, శ్యామ్ సుందర్, భూక్య రామునాయక్, సారంగ పాణి, లక్ష్మీప్రసాద్, రాజేష్‌ఖన్నా, మిన్నా, ప్రణయ్, పృధ్వి, ఫోరమ్, కార్యదర్శి రాజేశ్వర్, యాకుబ్, సతీష్, చంద్రఫోరమ్ బాధ్యులు, పెద్ద సంఖ్యలో పాల్గొని టీఎన్‌జీవోస్ యూనియన్ మెంబర్షిప్ తీసుకున్నారు.

## మోకా మీద మేము ఉన్నాం పట్టాలో దొరలున్నారు

**-అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం**

*ప్రభాతవార్త ఎల్కతుర్తి ::*

మండల పరిధిలోని దండేపల్లి గ్రామశివారులో ఉన్న దళితులకు సంబంధించిన సర్వే నెంబర్ 116.(12) ఎకరాలు 30 సర్వే (2)న్నర ఎకరాలుగొట్టే శంకర్ నారాయణ అనే వ్యక్తికి అధికారులు పట్టా చేయగా మోకా మీద నేను అనగా గడ్డం రఘు తండ్రి గడ్డం రాజయ్యకు ఉన్నామని, మా తండ్రి గత 15 ఏండ్ల క్రితం మృతిచెందగా నేను బ్రతుకు దెరువు కోసం హైద్రాబాద్‌కు వెళ్ళి జీవించగా మా కుటుంబంలో ఎవ్వరూ లేని సమయంలో ఎలాంటి ఆధారాలు లేకుండా తప్పుడు కాగితాలు సృష్టించుకుని మాకు సంబంధించిన భూమిని అక్రమంగా ఆక్రమించు కున్నారని, అలాగే కోర్టులో కేసు ఉండగా అధికారులు గొట్టే శంకర్‌నారాయణ అనే వ్యక్తికి హెచ్2 ఎకరాల 20 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేశారని గడ్డం రఘు ఆవేదన వ్యక్తం చేశారు. నా పేదరికాన్ని చూసి పోలీసు, రెవెన్యూ అధికారులు చులకనగా చూస్తున్నారని అన్నారు. మా కుటుంబం భూమిని గత 10 ఏండ్ల నుండి సేద్యం చేస్తున్న క్రమంలో మృతిచెందారని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టులో ఉన్న భూమిని వేరే వారికి పట్టా చేయడం ఏమిటని అన్నారు. ప్రభుత్వం అంబేద్కర్ అభయ హస్తం కింద మా భూమి మాకు ఇప్పించి నాకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

# ప్రజలు సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

**-అనవసర లింకులు ఓపెన్ చేయవద్దు**
**-గుర్తుతెలియని వ్యక్తుల ఫోన్‌లకు స్పందించవద్దు**
**-అత్యాశలకు పోయి మోసపోవద్దు**
**-ఎస్సై ఎస్.కె తాహెర్‌బాబా**

*మరిపెడ,జనవరి4,(ప్రభాతవార్త*

సైబర్ నేరాల పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అప్పుడే వారి నుండి మనం రక్షించబడుతామని మరిపెడ ఎస్సై ఎస్.కె తాహెర్‌బాబా అన్నారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాలు, సైబర్ చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మొబైల్‌ఫోన్‌లకు, ఈమెయిల్స్‌కు వచ్చే మెసేజ్‌ల పట్ల స్పందించకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మొబైల్‌ఫోన్‌లకు క్రెడిట్‌కార్డుల పరిమితి పెంచుతామని వచ్చే సందేశాలకు ఎవరు నమ్మి మోసపోవద్దన్నారు. అనవసర విషయాలను తెలుసుకునే ప్రయత్నం చేయకూడదని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇన్స్‌ట్రాగ్రామ్ ఖాతాలో ఫాలో అవుతూ వాటి స్క్రీన్‌షాట్‌లను పంపి నగదు అందజేస్తామని వచ్చే పోస్టులు, సందేశాలను నమ్మకూడదని అన్నారు. అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ చైల్డ్‌లైన్‌ల



వివ్యాదుకు 1098, సైబం క్రైం వివ్యాదుకు టోల్ ఫ్రీ నెంబర్ 1930, పోలీస్ సహాయం కొరకు డయల్ 100కు సమాచారం అందజేయాలని తెలిపారు. ఆయన వెంట రెండవ ఎస్సై మౌలాన, సిబ్బంది ఉన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## కోర్టు ఆదేశాల మేరకు మానుకోట అక్రిడిటేషన్ కమిటీలోకి నాగేశ్వర్‌రావు

*మహబూబాబాద్,జనవరి6,(ప్రభాతవార్త*



రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు మహబూబాబాద్ అక్రిడిటేషన్ కమిటీలోకి సినియర్ జర్నలిస్టు, టిడబ్యూజెఎఫ్ యూనియన్ నాయకులు మట్టూరి నాగేశ్వర్‌రావును జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ కలెక్టర్ తిరిగి తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఐ అండ్ పిఆర్ తెలంగాణ కమిషనర్ అశోక్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. యూనియన్ నుండి అక్రిడిటేషన్ కమిటీ మెంబర్‌కు తీసుకోవడంలో సహకరించిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిజమైన జర్నలిస్టులకు న్యాయం జరిగేలా కృషిచేస్తానని అన్నారు.

## అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి




*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జనవరి4,(ప్రభాతవార్త*

రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఐఎం కేంద్రకమిటీ సభ్యుడు జి.నాగయ్య అన్నారు. గురువారం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాంనాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాకేంద్రంలోని కురవిగేటు సమీపంలో 255/1 సర్వే నెంబర్‌లో సిపిఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఇండ్లులేని నిరుపేదలు ఇండ్లు వేసుకొని నివసిస్తున్నారని అట్టి వారిపై భూకబ్జాదారులు ఇప్పటికే 19సార్లు దాడులు చేయించారని ఇది అత్యంత హేయమైన చర్య అన్నారు. ఈ నెల 11న సిపిఐఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని కోరుతూ నర్సంపేట బైపాస్‌రోడ్ నుండి ప్రదర్శనగా తహశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ర్యాలీలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చిపిరి యాకయ్య, బానోత్ వెంకన్న, తోట శ్రీనివాస్, బూర్గుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సైదులుగౌడ్‌ను పరామర్శించిన రంగన్నగౌడ్

*కురవి,జనవరి4,(ప్రభాతవార్త*



మండలంలోని చింతపల్లి గ్రామపంచాయతీకి చెందిన కొంపెల్లి సైదులుగౌడ్ ఇటీవల వృత్తిరిత్యా తాటిచెట్టు ఎక్కుతున్న క్రమంలో జారి కిందపడగా తీవ్ర గాయాల పాలైయ్యాడు. హైద్రాబాద్‌లోని యశోదా ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న సైదులుగౌడ్‌ను గురువారం గౌడసహకార సంఘం జిల్లా అధ్యక్షుడు రంగన్నగౌడ్ పరామర్శించారు. అధైర్యపడొద్దని సంఘం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

## మెరుగైన విద్యాప్రమాణాలతో విద్యనందించాలి

*గార్ల, జనవరి4 (ప్రభాతవార్త:*



విద్యార్థులకు మెరుగైన విద్యాప్రమాణాలతో విద్యనందించాలని ప్యానల్ టీం ప్రధానోపాధ్యాయులు జి.జంగు అన్నారు. గిరిజన సంక్షేమశాఖ జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ప్యానల్ టీం సభ్యులు గురువారం స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాల పరిసరాలను, తరగది గదులను, తరగతుల వారిగా విద్యానైపుణ్యాలను పరిశీలించి తగు సలహాసూచనలు చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి బోధనపై పలు సూచనలు, సలహాలు చేశారు. దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు విద్యాబోధన గావించాలన్నారు. తొలుత రికార్డులు పరిశీలన, పాఠశాల నిర్వహణపై టీం సంతృప్తం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో టీం సభ్యులు స్వామి, శ్రీలత, వీరస్వామి, లక్ష్మీ, సరస్వతి, పూల్‌సింగ్, శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.కోటేశ్వరీ, తదితరులున్నారు.

## వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

*గార్ల, జనవరి4 (ప్రభాతవార్త:*



భార్యతో గొడవపడి భర్త ఇంట్లో నుండి వెళ్ళిపోయిన సంఘటన మండలంలో జరిగింది. ఎస్సై ఎన్.జీనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి తిర్లాపురం గ్రామానికి చెందిన తేజావత్ అమర్‌సింగ్ ఈనెల2న ఇంట్లో భార్యతో గొడవపడి ఎవరికి చెప్పకుండా ఇంట్లో నుండి వెళ్ళిపోయినట్లు, చుట్టుప్రక్కల, సంబందిత బంధువులను విచారించిన ఆచూకి లభించలేదని భార్య ప్రియాంక ఫిర్యాదులో పేర్కొంటు గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు అందించినట్లు తెలిపారు. కేసునమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నూతన వధువరూలను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

*గార్ల, జనవరి4 (ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లా నర్సయ్య కుమార్తె సంధ్యరాణి వివాహ కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మండల నాయకులతో కలిసి నూతన వధువరూలు సంధ్యరాణి నాగేంద్రబాబు,లను అక్షింతలు,పూలు వేసి కలకాలం సుఖసంతోషాలతో జీవనం సాగించాలని ఆశీర్వదించావి. ఈకార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి మాజీచైర్మన్ భూక్య నాగేశ్వరరావు, బావనపల్లి సుందర్, పాల్యా కిషన్, గుగులోత్ ఎనివాస్, మల్లిబాబు, షేక్ యాకూబ్‌పాషా, అశోక్, గుగ్గుట్ల లెనిన్, ఏసేమల్ల రాజశేఖర్, భూక్య రాంసింగ్, శ్రీకాంత్, రాము, తదితరులున్నారు



## మెస్ చార్జీలను పెంచాలి



*మరిపెడ,జనవరి4,(ప్రభాతవార్త*

ధరల పెరుగుదలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పెద్దబోయిన వీరబాబు కోరారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలోని ఆర్ అండ్‌బి అతిథిగృహం ఆవరణంలో డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఆసరా పెన్షన్స్ పెంచిన విధంగా విద్యార్థులకు స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్, మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని కోరారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కుమ్మరికుంట్ల రమేష్, ఆర్యన్ సునీల్, సాయి, ప్రదీప్, మోహన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ప్రజాపాలన



*మహబూబాబాద్‌రూరల్,జనవరి4,(ప్రభాతవార్త*

మహబూబాబాద్ మండలంలోని విఎస్ లక్ష్మీపురంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమం గురువారం కొనసాగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను స్థానిక నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తోట ఏకాంబరం, గ్రామపార్టీ అధ్యక్షుడు మీసాల వెంకన్న, బుచ్చయ్య, లింగన్న, పాపయ్య, యాదగిరి, సురేష్, పుణ్యాపుర్తి ఐలయ్య, వీరబోయిన రవి, మహేష్, నరేష్, బాలాజీ, జర్పుల రవి, గుండెబోయిన సత్యానారాయణ, నాగరాజు, సురేష్, సుధాకర్, శ్రీను, ఆనంద్, నివాస్, ఐలయ్య, వెంకన్న, జామ్లు, బాలాజీ, కృష్ణ, నాగన్న పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

*గార్ల, జనవరి4 (ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన వల్లపుదాసు జయప్రసాద్‌ను గురువారం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పరామర్శించారు. ఈసందర్భంగా బాధిత కుటుంబాన్ని సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, నాయకులతో ఆయన సందర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన కుటుంబానికి 10వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. మెరుగైన వైద్యం అందించి ఆరోగ్యపట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో భూక్య నాగేశ్వరావు, యాకూబ్‌పాషా, గులగట్టు లెనిన్, ఏసుమల్ల రాజశేఖర్, పిల్లలమర్రి వీరస్వామి, సూర్య, తదితరులున్నారు.

# తొర్రూరు వార్త

## ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

తొర్రూరు,జనవరి 04,ప్రభాతవార్త

ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని సంస్థ మానిటరింగ్ అధికారి రాయిశెట్టి యకిందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్-స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి వారి సహకారంతో కళారంజని కళాజాత వారిచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి-ఎయిడ్స్ గురించి వివరిస్తూ ఎలా వ్యాప్తి చెందుతుంది, ఎలా వ్యాప్తి చెందదో తెలియజేశారు. ప్రతి ఒక్కరు కూడా ఈ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి అంటూ వ్యాధి కాదు అంటించుకునే వ్యాధి అని దీనిని అందరూ కూడా గమనించాలని తెలిజేస్తూ ఆటపాటలతో కళాకారులచే నృత్యప్రదర్శన ద్వారా అవగాహనా కల్పించారు. టోల్ ఫ్రీ నెంబర్ 1097 ఫోన్ చేసి సలహాలు సూచనలు పొందవచ్చు. కళాకారులు పోలేపాక రమేష్, అర్జున్, కృష్ణంరాజు, ప్రదయ్యా, ప్రవీణ్, ఎం. ప్రణయ్, సంస్థ అవుట్ రిచ్ వర్కర్ పద్మ, అచ్చమ్మ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## టిపిటిఎఫ్ క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ

నెల్లికుదురు,జనవరి 4, ప్రభాతవార్త



మండలంలోని జడ్పిఎచ్ఎస్ ఆలేరు పాఠశాలలో టిపిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో 2024 క్యాలెండర్,డైరీ ఆవిష్కరణను ఆవిష్కరణ చేసినట్లు మండల శాఖ బాద్యులు సంగ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...డైరీ, క్యాలేండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఎంఎస్ఓ రామదాసు ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ బాద్యులు ఉదయ్ కిరణ్, కే బిక్షపతి, నర్సయ్య, అనిత, స్రవంతి, హరినాద్, జబ్బర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

నర్సింహులపేట,జనవరి 4, ప్రభాతవార్త




అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందచేయడం జరుగుతుందని స్దానిక ఎంపిడిఓ భారతి అన్నారు. గురువారం మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో సర్పంచ్ పిర్నాకి రజిత అధ్యక్షతన నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు ముఖ్య అతిధిగా హజరైన అనంతరం లబ్దిదారుల నుండి ప్రభుత్వం అందించే 6గ్యారేంటీలకు ధరఖాస్తులను స్వీకరించారు. ఈ ప్రజాపాలన సభలో ధరఖాస్తులు ఇవ్వడానికి వీలుపడని వారు గ్రామపంచాయతీల్లో ఏర్పాటు చేసె ప్రత్యేక కౌంటర్ల వద్ద అందచేసి రశీదులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సోంలాల్, ఎంపిటీసి అనీల్, ఉప సర్పంచ్ రమేష్, నాయకులు శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ముఖేష్, అజయ్ సిబ్బంది నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవకుడు రాజేందర్ రెడ్డి

తొర్రూరు,జనవరి 04,ప్రభాతవార్త,



మానవసేవే మాధవ సేవ అని పరమార్థంగా ప్రజలకు సేవ చేస్తున్న పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజేందర్ రెడ్డిని సేవలు గొప్పవని వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మామ, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి భర్త అయినా ఎన్నారై డాక్టర్ హనుమాండ్ల రాజేందర్ రెడ్డి 67వ జన్మదిన సందర్భంగా డివిజన్ కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో 15 కుటుంబాలకు చెందిన నిరుపేదలకు ఒక్కొక్కకుటుంబానికి 10 కిలోల చొప్పున బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి లకు పదవి లేనప్పటికీ కొట్లాది రూపాయలు వేచించి పేద ప్రజలకు సేవలు అందించారని కొనియాడారు. ప్రజలకు సేవలు అందించడానికి పాలకుర్తి నియోజకవర్గానికి వచ్చారని, ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆశీస్సులతో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్టంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుందన్నారు. వారి సేవలను నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, సీనియర్ నాయకులు నకిరకంటి కొమురయ్య, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, నాయకులు వడ్లకొండ వెంకట సాయిలు, సోమ సత్తయ్యచారి, బొమ్మరబోయిన వెంకన్న, అలా ్వల సోమయ్య, జంజీరాల మనోహర్, అల్లూరి కుశాల్, వేల్పుల వెంకన్న, మహిళా నాయకులరాలు మహేశ్వరి, ధర్మారపు నాగన్న తదితరులు పాల్గొన్నారు.



## గ్యారంటీలపై అనుమానాలను నివృత్తి చేయాలి

తొర్రూరు,జనవరి 04,ప్రభాతవార్త



ఆరు గ్యారంటీలపై ప్రజల అనుమానాలను ప్రభుత్వం నివృత్తి చేయాలని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య ,జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్‌లు అన్నారు. మండలంలోని పోలేపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఎంపీపీ అంజయ్య, జెడ్పిటిసి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి దాదాపుగా ఒక నెల పూర్తి కావస్తున్న ఇప్పటి వరకు రైతుబంధు నేటికీ అందకపోవడం దారుణమన్నారు. ఫించన్లు ఒక నెల దాటాక వచ్చాయన్నారు. రెండవ పంట వేసుకోవడానికి సిద్ధంగా ఉన్న రైతాంగానికి నేటికీ రైతుబంధు వేయలేదని, సాగునీటి సౌకర్యం లేదన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారని, ఈ పథకం వల్ల అనేక మంది ఆటో, క్యాబ్ డ్రైవర్లు జీవితాలు బజారున పడ్డాయన్నారు. వారికి ప్రత్యామ్నాయమైన జీవనోపాధి కల్పించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తామని చెప్తున్న అనేక సంక్షేమ పథకాల పట్ల ప్రజలకు అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉన్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సింగారపు కుమార్, వైస్ ఎంపీపీ శ్యామ్ సుందర్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ అంకూస్, సర్పంచ్ పందుల యాకయ్య, ఉప సర్పంచ్ గజ్జి రాజు, వార్డు సభ్యులు పులి మురళి, గుండగాని కవిత, పి. కిరణ్, పయ్యావుల రామక్క, గ్రామ గ్రామ నాయకులు పి. సోమలింగం, టి సోమలింగం, డి. భాస్కర్, పి రాజ్‌కుమార్, హెచ్ యాకయ్య, పి ప్రవీణ్, శీలం అండమ్మ, గండు అండమ్మ, పంచాయతీ కార్యదర్శి ఎంపీడీవో ఎస్ కుమార్, ఎంపి ఓ గౌస్, పంచాయతీ కార్యదర్శి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## యుపిఎస్ పాఠశాలను డిఈఓ సందర్శన

నెల్లికుదురు, జనవరి 4, ప్రభాతవార్త

మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి యుపిఎస్ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు స్ధానిక తహశీల్దార్ రాజుతో కలిసి సందర్శించారు. పాఠశాలలో చేపడుతున్న మధ్యాహ్న భోజన నిర్వాహణను, తరగతి గదిలో విద్యార్ధుల చదువులో సామార్ధ్యాలను పరిశీలించి పలు సూచనలు సలహాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎచ్ఎం వెంకటేష్, సిఆర్‌పి వీరస్వామి, రంజాన్, శ్యాం ప్రసాద్, సాయి ప్రసాద్, అశోక్, యాకయ్య, శ్రీధర్, మానస తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలు బడిలో ఉండాల్సిందే

నర్సింహులపేట,జనవరి 4, ప్రభాతవార్త

బడి ఈడు పిల్లలు తప్పనిసరిగ్గా బడిలో ఉండాల్సిందేనని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి చంద్రశేఖర్ ఆజాద్ అన్నారు. గురువారం మండలంలోని బొడకాతండ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం నిర్వాహణ విద్యా కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పాఠశాల రిజిస్టర్లను పరిశీలించి ప్రభుత్వ ఆదేశాల మేరకు 6నుండి 19 సంవత్సరాలోపు బడి బయట పిల్లలు చేపట్టె సర్వే ఇంటింటికి వెళ్ళి పూర్తి వివరాలు సేకరించాలని, తల్లితండ్రులకు విద్య యొక్క ఆవశ్యకతను వివరించే బాద్యత సిఆర్‌పిలు తీసుకోవాలని సూచించారు. సిఆర్‌పి శేషు కుమార్, వీరన్న, ఏకాంబ్రం ఉపాద్యాయులు ఉపేందర్ పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



నర్సింహులపేట,జనవరి 4, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాద్యత అని పడమటిగూడెం సర్పంచ్ జొన్నలగడ్డ యాదలక్ష్మి అన్నారు. గురువారం పడమటిగూడెం శివారు కాకతీయ టౌనషిఫ్ వెంచర్లో గ్రీన్లాండ్ మొక్కల నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి మధూకర్‌రెడ్డి, మండల యువజన నాయకులు శ్రీశైలం, వెంకట్‌రెడ్డి, మహాబూబ్‌పాష, వెంచర్ డైరెక్టర్లు భాస్కర్‌రావు, రవి కుమార్, సూఫర్‌వైజర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీక్లబ్ సేవలు అమోఘం



**కేసముద్రంరూరల్,జనవరి4,ప్రభాతవార్త**
పేద, బడుగు బలహీన వర్గాలను దృష్టిలో ఉంచుకొని రోటరీక్లబ్ బాధ్యులు చేస్తున్న సేవలు అమోఘం అని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ కొనియాడారు. గురువారం మండలంలోని కల్వల ప్రభుత్వ పాఠశాలలో రోటరీక్లబ్ హన్మకొండ వారు అందజేసిన సైకిళ్లను ఎమ్మెల్యే విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలకు సుదూర ప్రాంతాల నుండి వచ్చి చదువుకునే పేద పిల్లలకు సైకిళ్లను అందజేయడం రోటరీక్లబ్ వారి దాతృత్వానికి నిదర్శనం అన్నారు. ముమ్ముందో మరెన్నో సేవలు సేయాలని ఆకాంక్షించారు. అనంరతం పాఠశాల ప్రధానోపాద్యాయులు, ఉపాద్యాయబృందం రోటర్లీక్లబ్ హన్మకొండ బ్రాంచ్ మేనేజర్ రవీంద్రనాథ్, జనరల్ సెక్రటరీ సతీష్, పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ దారం శ్రీనివాస్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంటా సంజీవరెడ్డి, ఎంపిటిసి గంట అశోక్‌రెడ్డి, రాజు, గంట కవిత, ప్రధానోపాద్యాయులు బండారు నరేందర్, ఉపాద్యాయులు చీకటి వెంకట్రాంనర్స య్య, గోట్టం రోజారాణి, నాగేందర్, బిక్షపతి, ఏకాంబరం, రాజేంద్రచారి, బాలషోరెడ్డి, వెంకటేశ్వర్లు, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ప్యానల్ టీం




**గూడూరు, జనవరి 4, ప్రభాతవార్త**
గూడూరు పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలను గురువారం ప్యానల్ టీం సందర్శించింది. తమ వార్షిక తనిఖీలో భాగంగా ఈ పాఠశాలకు విచ్చేసిన బృందానికి ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఘన స్వాగతం పలికారు. వెల్‌కం ముగ్గులు, సంగీత విన్యా సాలతో ప్యానల్ టీం ప్రతినిధులను పాఠ శాలలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్యానల్ టీం పాఠశాల ఉపాధ్యాయుల పని తీరును, విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరి శీలించారు. ప్రతి తరగతి గదికి వెళ్లి బోధనా పద ్ధతులను పరిశీలించడమే కాకుండా విద్యార్థులతో మాట్లాడి వారి ఇబ్బందుల గురించి అడిగి తెలు సుకున్నారు. సిసిఇ పద్ధతిలో భోధన, టిఎల్‌ఎం తయారీని గమనించి పలు సూచనలు చేసారు. పిల్లల వ్రాత పుస్తకాలు, పరీక్షల మూల్యాంకనం గురించి తెలుసుకున్నారు. కార్యాలయ రికార్డులను తనిఖీ చేసారు. గణితం, సైన్స్, సాంఘీక, లాంగ్వేజి క్లబ్బులను, లైబ్రరి నిర్వహణను కూడా పరిశీలించారు. పాఠశాల సముదాయ ప్రాంగణంలోనే ఉన్న వసతిగృహాన్ని కూడా సందర్శించి భోజన సౌకర్యాలను పరిశీలించారు. ఆశ్రమోన్నత పాఠశాలను సందర్శించిన ప్యానల్ టీంలో హెడ్ డిసిఎస్ శర్మ, ఉపాధ్యాయులు హీరాసింగ్, ఎ రమణ, ఎం హరినాథ్, భద్రులాల్, ఆర్ పాపాయ్యలు ఉండగా వారికి హెచ్‌ఎం సాయిబాబా, ఎస్‌ఎ రవీందర్‌రెడ్డిలతో పాటు ఉపాధ్యాయ బృందం స్వాగతం పలికారు.

# ఆరు గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలు



**గూడూరు, జనవరి 4, ప్రభాతవార్త**
ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అధికారులు మండలంలోని ఆరు గ్రామాల్లో గురువారం గ్రామసభలు నిర్వహించిన ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. మండలం లోని బ్రాహ్మణపల్లి, చిన్నఎల్లాపురం, వెంగం పేట, కోబల్‌తండా, భూపతిపేట, సీతానాగారం గ్రామాల్లో ఎంపిడిఓ రోజారాణి, తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎఓ రాకేష్‌ల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. కాగా ఈ ఆరు గ్రామాల నుండి 2242 ధరఖాస్తులు అందాయని ఇందులో 441 సాధారణ సమస్యలపై అందిన ధరఖాస్తులు ఉన్నాయని ఎంపిడిఓ తెలిపారు. ప్రజాపాలన కింద గత నెల 28 నుండి గురువారం వరకు మొత్తం 36 గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల ద్వారా మొత్తం 19202 ధరఖాస్తులు అందాయని ఎంపిడిఓ తెలిపారు. కాగా ఈనెల 5న మండలంలోని బొల్లెపెల్లి, కొల్లాపురం, తీగలవేణి గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని, వీటితో మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు ముగుస్తాయని ఎంపిడిఓ తెలిపారు. మండలంలో గురువారం నిర్వహించిన గ్రామసభల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికత ఎంతో శక్తివంతమైంది



**కేసముద్రం, జనవరి 4, ప్రభాతవార్త**
ఆధ్యాత్మికత ఎంతో శక్తివంతమైందని, ఇది వ్యక్తుల మానసిక, శారీ రక, సామాజిక శ్రేయ స్సు కు ఎంతగానో దోహద పడుతుందని ఎంపిపి వోలం చంద్రమోహన్ అన్నారు. కేసము ద్రం లోని అయ్యప్ప ఆలయం లో ఉత్తర నక్షత్రాన్ని పురస్క రించుకొని ఎంపిపి కుమారుడు ఓలం అభిరాజ్ ఆధ్వర్యంలో మహాపడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్కరు దైవభక్తిని పెంపొందిం చుకోవాలని, ఆధ్యాత్మిక జీవనం గడపడం వల్ల అపారమైన ఆరోగ్య ప్రయోజనాలు ఒనగూరుతా యన్నారు. ఆలయ తాంత్రి బ్రహ్మశ్రీ విష్ణు నారాయణపొట్టి మహాపడిపూజ నిర్వహించగా అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. భజన కార్యక్రమం ద్వారా అయ్యప్పనామ సంకీర్తనను హోరెత్తి ంచారు. పూజా కార్య క్రమంలో గురుస్వామి మర్రి రంగారావు, ఆలయ కమిటి అధ్యక్షుడు పొలేపల్లి యాకుబ్‌రెడ్డి, పలువురు గురుస్వా ములు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.




## మున్నూరుకాపు భవనానికి ఎంపీ నిధులు



**కేసముద్రం, జనవరి 4, ప్రభాతవార్త**
కేసముద్రం మండల కేంద్రంలో మున్నూరుకాపు భవన నిర్మాణానికి రూ.25 లక్షల ఎంపి నిధులు విడుదల చేసారు. రాజ్యసభ సభ్యుడు, మున్నూరుకాపుం సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వద్దిరాజు రవిచంద్ర తన ఎంపి లాడ్స్ నుండి ఈ నిధులు మంజూరు చేసారు. ఈమేరకు హైదరాబాద్‌లో గురువారం సంబంధిత ఉత్తర్వుల ప్రతులను ఎంపి రవిచంద్ర మండల మున్నూరుకాపు సంక్షేమ సంఘ కమిటి వారికి అందజేసారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు ఎంపికి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి చందా గోపి, కమటం స్వామి, సింగంశెట్టి ఏకాంతం, కమటం శ్రీనివాస్, రావుల మురళి పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలి



**కేసముద్రం, జనవరి 4, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొని పోలీసు కేసుల పాలైన ఉద్యమకారులందరికీ 250 గజాల ఇంటి స్థలాన్ని ఇవ్వడంతో పాటు ఇంటి స్థలాలు ఉన్నవారికి ఇందిరిమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లు మంజూరు చేయాలని మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు ఎన్ అశోక్‌స్టాలిన్, దండు శ్రీనివాస్, మంద భాస్కర్, అంబటి దేవేందర్‌రెడ్డిలు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు గురువారం అమీనాపురం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో వారు వినతిపత్రం అందజేసారు. తెలంగాణ ఉద్యమంలో అనేక ఇబ్బందుల పాలైన ఉద్యమకారులను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. గృహనిర్మాణాలకు అవసరమైన ఆర్థికసాయం కూడా అందించాలని కోరారు.

## రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ



**గంగారం, జనవరి 4, ప్రభాతవార్త**
రెడ్‌క్రాస్ సొసైటీ మానుకోట శాఖ ఆధ్వర్యంలో గంగారం మండలంలో గురువారం పేదలకు దుప్పట్లు పంపిణి చేసారు. ఈమేరకు గంగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలకు దుప్పట్లతో పాటు దోమతెరలు కూడా పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ్యులు, తహసిల్దార్ రాము, ఎంపిడిఓ అపర్ణ, ఎంపిఓ సత్యనారా యణ, వైద్యాధికారి ప్రత్యూష, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

# సమస్యాత్మాక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలి

మొదటి పేజి తరువాయి :

కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో సిటి పోలీసు కమిషనర్ అంబరీస్ కిశోర్ఝా, రిట్నరింగ్ అధికారులు షేక్ రిజ్వాన్ బాషా, అశ్విని తానాజీ వాకడే, కృష్ణవేణి, డిసిపి రవీందర్‌లతో కలిసి అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిటి పోలీసు కమిషనర్ అంబరీష్ కిశోర్ ఝూ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకున్నామని, అదే స్ఫూర్తితో లోక్‌సభ ఎన్నికల నిర్వహణ జరిగేలా సమస్యాత్మాక, అతి సమస్యా త్మాక





పోలింగ్ కేంద్రాలను గుర్తించి ముందస్తుగా నివేదికలు తయారు చేసి ఎన్నికల కమిషన్‌కు పంపాలని అన్నారు. యూనిఫాం సర్వీస్ విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పని చేయాలని పోలీసు అధికారులకు సూచిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుటకు నియోజకవర్గాల వారీగా సమస్యాత్మాక, అతి సమస్యాత్మాక పోలింగ్ కేంద్రాలను ప్రణాళిక బద్దంగా గుర్తించాలని ఆదేశించారు. గత ఎన్నికల్లో గుర్తించిన సమస్యాత్మాక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను నివేదికలను ఆధారంగా వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట నియోజక వర్గాల పరిధిలోని ఆయా పోలింగ్ కేంద్రాలను గుర్తించి నివేదికలు తయారు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో నెలకొన్న సమస్యలను పరిశీలించాలని కేంద్రాల వద్ద అదనపు సాయుధ బలగాలను సేకరించుటకు ప్రణాళిక సిద్దం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపిలు బి.కిషన్, తిరుమల్, సతీష్ బాబు, జితేందర్ రెడ్డి, రఘు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు, ఎన్నికల సూపరిటెండెట్ విశ్వ నారాయణ, ఎక్స్సైజ్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, తహసీల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం పనులకు జనవరి 20 డెడ్‌లైన్

మొదటి పేజి తరువాయి :

మహాజాతర సమీపిస్తుంది. భక్తుల తాకిడి మొదలు కావడంతో సౌకర్యాల కల్పనపై దృష్టిపెట్టారు. శాఖల వారీగా పనులను కేటాయించి జనవరి 20లోపు గడువును విధించారు. డెడ్‌లైన్‌గా విధించి పనులను పురోగతిలోకి తేవాలని పదే పదే చెపుతున్నారు. అయినప్పటికి అధికారులెవ్వరూ ఉలుకు పలుకు లేకుండా ఉంటున్నారు. ఆయా శాఖల వారీగా 9 శాఖల అధికారులు ముఖ్యమైన పనులు చేయనున్నారు. ఇప్పటికి జాతరపై మూడు దఫాలుగా సమీక్షలను నిర్వహించారు. భక్తుల రద్దీ పెరుగుతుండగా సౌకర్యాలపై దృష్టిపెట్టిన దాఖలాలు లేకపోలేదు. పనుల మాటను పక్కన పెట్టినా అధికారులు కాలయాపన చేస్తున్నారు. జాతర ఇంకా 50 రోజులే మిగిలిఉంది. సమ స్యలు ఇంకా అలాగే మిగిలిపోతున్నాయి. గత ప్రభు త్వంలో కూడా రేపో, మాపో జాతర అనగా పనులు ప్రారంభించడం, దులుపుకోవడం జరిగింది. కోట్లాది రూపాయల నిధులను దుర్విని యోగం చేశారు. జాతర అనంతరం పనులు మాత్రం నాసిరకంగా ఉన్నాయి.

**-గుంతలు పడిన రోడ్లతో అవస్థలు**

రోడ్లపై గుంతలు పడి ప్రమాదకరంగా మారాయి. వాహనాలలో వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. తాడ్వాయి నుండి మేడారం సమీపంలోని శివరాంసాగర్ చెరువు



వరకు గుంతలు పడ్డాయి. పస్ర నుండి నార్లాపురం మీదుగా మేడారం చేరుకుంటున్నారు. ప్రైవేటు వాహన దారులు ఎక్కువగా వస్తున్నారు. జూలైలో కురిసిన భారీ వర్షాలకు రోడ్డు కొట్టుకు పోయాయి. నార్లాపురం వంతెన సమీపంలో రోడ్డంతా కొట్టుకుపోయింది. పెద్ద గుంత ఏర్పడి మరమ్మత్తులు లేకుండా వదిలివేశారు. భక్తులకు ఉపయోగపడే పనులను చేపట్టడం లేదు.



**-మొదలైన నాలుగు శాఖల పనులు**

జాతర పరిసరాల్లో నాలుగు శాఖల పనులు మొదలయ్యాయి. పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన పార్కింగ్ పనులు ఆర్టీసీ వై.జంక్షన్‌లో క్యూలైన్ పనులు, దేవాదాయ శాఖ ద్వారా కాటేజీల మరమ్మత్తులు, ఎదురుకోళ్ళ గడి పనులు చేపట్టారు. ఇంకా ముఖ్యమైనవి బావించే పనులు జంపన్నవాగులో నల్లాల ఏర్పాటు పారిశుధ్య పనులు, త్రాగునీటి ఏర్పాట్లు పట్టింపులేదు. పుణ్యస్నానాలు చేసేందుకు నీళ్ళు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించినప్పటికి బేఖాతర్‌గానే ఉంటు న్నారు. మంత్రి సీతక్క సమీక్షలో తలలు ఊప డమే. ఆ తరువాత పనులు గాలికి వదలడమే అన్న చందంగా మారింది. నీటి పారుదల శాఖ అధికారులు జంపన్నవాగులో నల్లాల ఏర్పాటు కోసం కొలతాలు చేపట్టే పనులు చేస్తున్నారు.

# అన్ని శాఖిలు బాధ్యతతో విజయవంతం చేయాలి

## -జాతర ఆదాయం దేవాలయ అభివృద్ధికి ఉపయోగించాలి
## -మంత్రి పొన్నం ప్రభాకర్

భీమదేవరపల్లి ప్రభాతవార్త:

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, భక్తితో, బాధ్యతలతో జాతర విజయవంతం చేయ లని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. గురు వారం తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్ర దేవా లయ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అధికారుల సమీక్ష సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్, హనుమకొండ అదనపు జిల్లా అదనపు జిల్ల కలెక్టర్ మహేందర్ హాజరై ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సంక్రాంతి



పర్వదినాన జరిగే వీరభద్ర బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారని, అన్ని శాఖల అధికారులకు సూచనలను ఆదేశించారు. రోడ్లు మరమ్మ త్తులపై అధికారులకు త్వరగా మరమ్మ త్తులు జరపాలని జాతర నాలుగు రోజుల్లో ఉన్నం దున త్వరగా పూర్తిచేయాలని అధికారులను కోరారు. అదనపు కలెక్టర్ మహేందర్ మాట్లా డుతూ.. భక్తులకు ఏ విధమైన సౌకర్యాలకు ఆటంకం లేకుండా విధులు సక్రమంగా నిర్వ హించాలని అధికారులను కోరారు. అనంతరం బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారి అయిన డిసిపి బార్లీ జిల్లా దేవాలయ అధికారి సునీత, ఆర్డిఓ ఎక్సైజ్ విద్యుత్ పంచా యతీ రాజ్, ఆర్టీసీ వైద్య ఆరోగ్య శిశు సంక్షేమ జిల్లా మండల అధికారులతో పాటు స్థానిక దేవాలయం ఈవో కిషన్ రావు, అర్చకులు, దేవా లయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతి నిధులు తది తరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులను ఆన్ లైన్‌లో నమోదు చేయాలి

## ములుగు జిల్లా అదనపు కలెక్టర్ పి. శ్రీజ

ములుగు, జనవరి 4, ప్రభాతవార్త :



ప్రజా పాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ములుగు లోకల్ బాడీస్ పి. శ్రీజ అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. ప్రజా పాలన కార్యక్రమంలో ఇప్పటి వరకు స్వీకరించిన దరఖాస్తులు ఎన్ని వచ్చాయి ?, ఏ పథకం కోసం ప్రజలు ఎక్కువగా దరఖాస్తు చేసుకున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తును కంప్యూటర్‌లో నమోదు చేయాలని ఆమె తెలిపారు. నిర్దేశించిన వివిధ పథకాలతో పాటు ఇతర అంశాలపై ప్రజలు అందించే దరఖాస్తులను సైతం తప్పనిసరిగా స్వీకరించాలని ఆమె పేర్కొన్నారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తుకు తప్పని సరిగా రశీదు అందించాలని, దరఖాస్తుదారులు ఏఏ పథకాలకు దరఖాస్తు చేశారనే వివరాలు రశీదు ఫారంలో టిక్కులు పెట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం నల్లగుంటలో అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడబోయిన అశోక్, ఎంపీటీసీ జంగిలి శ్రీలత, తహసీల్దార్, అంగన్ వాడీ, ఆశా కార్య కర్తలు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలకు 5వ తరగతిలో అడ్మిషన్‌లకై దరఖాస్తులు

## ములుగు జిల్లా కన్వీనర్ కె. సుదర్శన్ రెడ్డి

ములుగు, జనవరి 4, ప్రభాతవార్త :

ములుగు జిల్లాలో నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యా ర్థులకు కార్పోరేట్ స్థాయిలో ఇంగ్లీషు మీడియంలో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ములుగు జిల్లా మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల ప్రవేశాలకు 4 వ తరగతి పాసైన విద్యార్థుల నుంచి 5 వ తరగతి ప్రవేశం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ములుగు జిల్లా కన్వీనర్ కె. సుదర్శన్ రెడ్డి తెలిపారు. స్థానిక విలేకరులతో గురువారం మాట్లాడుతూ ఈ నెల 6 వ తేదీ లోపు అర్హులైన విద్యార్థులు రూ. 100 రుసుం చెల్లించి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసు కోవాలని ఆయన కోరారు. ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష ఉంటు ందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# ములుగు జిల్లా ఎస్పీగా శబరీష్

ములుగు, జనవరి 4, ప్రభాతవార్త :



ములుగు జిల్లా పోలీస్ సూప రిండెంట్‌గా డా. పి. శబరీష్ నియ మితుత లయ్యారు. గతంలో ఇక్కడ ఎస్పీగా పని చేసిన గౌస్ ఆలం ఆదిలా బాద్ జిల్లా ఎస్పీగా బదిలీ అయ్యారు. ములుగు జిల్లా ఓఎస్‌డిగా పని చేసిన అశోక్ కుమార్ భూపా లపల్లి ఓఎస్‌డిగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ములుగు ఓఎస్‌డిగా ఇంకా ఎవరిని నియమించ లేదు. ములుగు జిల్లా ఎస్పీగా నియమితులైన శబరీష్ సైబరాబాద్ డీసీపీగా పని చేశారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఆయన 2017 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన వారు. కర్ణాటక దేవగర్ లో ఎంబీబీఎస్ ను 2013 లో పూర్తి చేశారు. అక్కడి నుండి హైదరాబాద్ సిటీ డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్‌గా, అనంతరం మేడ్చల్ సైబరాబాద్ కమీషనరేట్‌కు డిప్యూటి కమీషనర్‌గా వ్యవహరించారు. ప్రస్తుతం ములుగు ఎస్పీగా ఆయన బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్థిక నేరాల మీద పట్టుదలతో పని చేసి పలు కేసులు ఛేధించారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన టీఎస్ పీఎస్సీ ప్రశ్న పత్రాల లీకేజీ వ్యవ హారంలో దర్యాప్తు అధికారిగా ఆయన కీలకంగా పనిచేశారు.